www.velthuru.com

RNI TEL TEL/ 2019 / 78609

రంగారెడ్డి

VELTHURU TELUGU DAILY


# వెలుతురు


తెలుగు దినపత్రిక

ఆదివారం 1 జూన్ 2025

సంపుటి :07 సంచిక : 06 , పేజీలు : 12 వెల:రూ. 5/-







# పాలకులకు అహల్య భాయ్ వోల్కర్ ఆదర్శం కావాలి

## సామాజిక సమరసత వేదిక

**శంకర్ పల్లి వెలుతురు మే 31**

సామాజిక సమరసత ఆధ్వర్యంలో లోకమాత అహల్యాబాయ్ హెూల్కర్ జయంతి ఉత్సవాలు శ్రీ సరస్వతి శిశుమందిర్ శంకర్పల్లి పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది.





లోకమత అహల్యా భాయ్ వోల్కర్ వారి త్రిశబ్దాబ్ధి ఉత్సవాల సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం, పోటీపరీక్షలు నిర్వహించడం జరిగింది, జశ్వంత్ వీక్షణ శివత్మిక భవితశ్రీ శ్రీనిధి విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. వక్తలు నరేందర్ చంద్రమౌళి మాట్లాడుతూ స్త్రీ స్వేచ్ఛకు ప్రతిరూపం స్త్రీ ఎవరికి బానిస కాదని నిరూపించిన వనిత అహల్యబాయ్ వోల్కర్ భారతీయ సమాజంలో ఒక విప్లవమాత్మకమైన భావ సంచలనం సృష్టించినది. సమాజాన్ని పీల్చి పిప్పి చేస్తున్న దురాచారాల నిర్మూలనకు పురుషులే కాదు స్త్రీ నడుము కట్టారని అహల్యాబాయ్ గురించి చదివితే అర్థమవుతుంది నేడున్న పరిస్థితుల్లో ఆమె మనకు ఆదర్శ పాలకురాలు స్త్రీ స్వేచ్ఛని స్త్రీ, పురుషుల సమానత్వాన్ని సమాజ వికాసాన్ని కాంక్షించింది అసమానతల గోడలు కూల్చి తన కూతురుకి కులాంతర వివాహం చేసి సమతా మమతలు నిండిన సంతోషకర సమాజాన్ని నిర్మించిన గొప్ప సంస్కర్త అహల్య భాయ్ వోల్కర్ మబ్బులో దాగిన ఈ స్వాతికిరణాన్ని వెలికి వెలికి తీయడంలో ఆలస్యం చేశారు. నేటి సమాజానికి ఆదర్శంగా నిలవడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రాంతాలు, భాషలు వేరైనా కూడా భారతీయ జీవన సౌందర్యాన్ని గ్రహించి అన్ని రాజ్యాల రాజులకు తెలియపరచింది. వివాహం అయినప్పటి నుంచి తన మామ మలహర్ రావు అందించిన స్ఫూర్తి ప్రేరణ కారణంగానే విద్యలో లెక్కలలో ఆర్థిక నిర్వహణలో రాజ పాలనలో యుద్ధ తంత్రంలో ఆ రోజుల్లోనే ఆకాశమంత ఎత్తుకు ఎదిగింది ఆకాశంలో సగభాగం ఆడది అని నిరూపించింది భర్త చనిపోయిన వితంతువు అయినా కూడా అహల్యబాయికి బహిరంగంగా రాజ పాలనకు అధికార అధికారాలు కట్టబెట్టారు ఆయన. రైతుల నడ్డి విరిచి పన్నులు వసూలు చేసే తెల్ల దొరలు ప్రవేశించిన కాలంలో రైతుల పండించిన పంటలకు అన్ని రాజ్యాలలో మార్కెట్ సౌకర్యం కల్పించినది ఆమె కరుణ భావన ఎంతో గొప్పది చేనేత కార్మికుల కష్టాలను స్వయంగా చూసి మంచి డిజైన్లతో కూడిన చీరలు తయారు చేయించి అన్ని రాజ్యాలలో వాటికి బ్రాండ్ రూపొందించింది ప్రత్యేకంగా మహేశ్వర్ నగరాన్ని చీరలకు ప్రసిద్ధిగా తీర్చిదిద్దినది నిపుణరాళ్లతో స్త్రీలకు నైపుణ్యం శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించడం విశేషం పురుషుల వాస్తవ స్థితిగతులు అర్థం చేయించి వారి సహకారంతోటే అన్ని పనులు చక్కబెట్టే నిపుణులతో కలిగి ఉండటం భారతీయ స్త్రీ లక్షణమని చాటి చెప్పిన స్త్రీ మూర్తి అహల్య బాయ్ హెూల్కర్. ఉపాధి లేక దారి దోపిడీదారులకు పాల్పడుతున్న గిరిజనులకు ఆత్మాభిమానం నింపి వారికి నాయకత్వ లక్షణాలను గుర్తించి వారికి నాయక్ బిరుదు ఇచ్చింది గౌరవించింది. అడవుల గుండా యాత్రలు దైవదర్శనానికి వెళ్లే వారికి పల్లకిల ద్వారా తీసుకెళ్లడానికి సౌకర్యం కల్పించింది ఆ పనిని గిరిజనులకు అప్పగించి వారికి ఆదాయం కల్పించింది. అహల్య భాయ్ వోల్కర్ తన రాజ్యం గురించి మాత్రమే కాక మొత్తం దేశం గురించి ఆలోచించారు మన దేశ సంస్కృతిని మరింత మెరుగుపరచడానికి విస్తరింప చేయడానికి దేశంలో ఎన్నో స్థలాలలో ఆలయాలు నిర్మించింది శ్రీ శంకరాచార్యులు ఆజ్ఞతో రాజ్యాన్ని పాలిస్తున్నానని భావించేవారు భారతదేశ మొత్తం ఎన్నో స్థలాలు ఆలయాలు , నదులను అనుసంధానం గా ఘాట్లో ధర్మశాలలో నిర్మాణం చేయించారు మన దేశమంతటా ప్రజల రాకపోకలు జరగాలంటే దేశవ్యాప్తంగా సాంస్కృతిక స్థలాలు నిర్మాణాలు వాటి అభివృద్ధి జరగాలి అని భావించారు ప్రజలకు జీవనోపాధి లభిస్తుంది పైగా మనమంతా ఒకటే అనే భావంతో ఉండాలని ఆమె భావించారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి సామాజిక సమరసత సహ విభాగ కన్వీనర్ కూర సంఘం ప్రతాపరెడ్డి కాశీనాథ్ దయాకర్ రెడ్డి నాగిరెడ్డి గ రవీందర్ గాయత్రి నితిన్ వంశీ శివ ఆకాష్ ఉపాధ్యాయులు మల్లేశం వెంకటేశ్వరరావు రాజశేఖర్ జంగయ్య శ్రీధర్ రెడ్డి బాలాజీ కృష్ణయ్య శ్రీనివాస్ హరి శంకర్ బసవరాజు రాజేందర్ ప్రశాంత్ నందు కవ్వగూడెం శ్రీను మరియు విద్యార్థులు మహిళలు పాల్గొన్నారు.

## సర్దుబాటు ఉత్తర్వులను పున: పరిశీలించుకోవాలి: తపస్

**మెదక్ టౌన్ వెలుతురు మే 31:**

మెదక్ తపస్ జిల్లా అధ్యక్షులు జిడ్డి ఎల్లం తపస్ మెదక్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసన సామర్థ్యాలను పెంచాలని, అందుకు ఉపాధ్యాయులు



బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు లేకుండా చేయడం దారుణమని వారు అన్నారు. ప్రభుత్వం సత్వరమే సర్దుబాటుకు సంబంధించినటువంటి ఉత్తర్వులను పునః పరిశీలించాలి అని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా బాధ్యులు నర్సింలు, వినోద్, మాధవరెడ్డి,మార్గం రాజు, సిద్దు, సత్యనారాయణ, ,కిషన్, దశరథం, కృష్ణ మొదలగువారు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

### *జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీందర్రెడ్డి*

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 31**

2025-26 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద 1, 5 తరగతులలో ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు పోటు రవీంద్ర రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 1వ తరగతికి (నాన్ రెసిడెన్షియల్-91 సీట్లు), 5వ తరగతికి (రెసిడెన్షియల్-92) సీట్లు కేటాయించడం జరిగిందని, షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 3వ తేదీ నుండి 16వ తేదీ సాయంత్రం 5 గం.ల లోపుగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో లభిస్తాయని తెలిపారు. కుటుంబంలో ఒకరికి మాత్రమ ఈ పథకం వరిస్తుందని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు జనన ధృవీకరణ పత్రం (1వ తరగతి అభ్యర్థులు జూన్ 1, 2019 నుండి మే 31, 2020 మధ్య జన్మించి ఉండాలి ), మీ-సేవ ద్వారా జారీ చేయబడిన కుల, ఆదాయ, నివాస ధృవీకరణ పత్రాలు, 3 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు, పాఠశాల నుండి గత సంవత్సరం మార్కుల జాబితా నకలు ప్రతులు (5వ తరగతి అభ్యర్థులకు), అన్ని నకలు ప్రతులపై గెజిటెడ్ అధికారిచే ధృవీకరణ సంతకం చేయించాలని తెలిపారు. అభ్యర్థులు గడువులోగా దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులము అభివృద్ధి అధికారి కార్యాలయంలో అందించాలని, ఆసక్తి, అర్హత గల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు.

- మండల ఇంచార్జి ఏ ఓ సురేష్ బాబు.



**శంకర్ పల్లి మే 31(వెలుతురు)**

నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వారి మీద కఠిన చర్యలు తీసుకోని లైసెన్స్ రద్దు చేస్తాము అని మండల ఇంచార్జి ఏ ఓ సురేష్ బాబు అన్నారు. రైతులు తప్పకుండా రసీదు తీసుకోవాలి అని రసీదు ఇవ్వక్కుంటే మాకు తెలియజెయ్యాలి అని అన్నారు. ఆయన శనివారం రోజు శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో గల పలు ఫర్టిలైజర్ దుకాణాలలో బిల్ బుక్కులు మరియు స్టాక్ ని తనిఖీ చేశారు.

## రజతోత్సవానికి బయలుదేరిన జర్నలిస్టులు

**వెలుతురు నారాయణఖేడ్ మే 31 :**

నారాయణఖేడ్ నియోజకవర్గం టియుడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్లోని జలవిహార్లో నిర్వహించ తలపెట్టిన రజదోత్సవ సభకు నారాయణఖేడ్ నియోజకవర్గ వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు రాజీవ్ గాంధీ చౌక్ వద్ద పటాసులు కాల్చి వివిధ వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు అమృతం,ఉపాధ్యక్షులు శనిగరపు పరమేష్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తున్న ఒకే ఒక యూనియన్ టియుడబ్ల్యుజే 143 అని అన్నారు. గత 25 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ జర్నలిస్టుల సంక్షేమ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

ఆదివారం 1 జూన్ 2025
సంపుటి :07 సంచిక : 06 , పేజీలు : 12 వెల:రూ.5/-

## గిరిజనాభివృద్ధికి పెద్దపీట

- కాంగ్రెస్‌తోనే గిరిజనులకు మేలు
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం,మే31( వెలుతురు):** గిరిజన వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని క్రీడా

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,మే 31( వెలుతురు):** రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ–పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు– చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు,




## కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై... “చార్ పత్తా” సినిమా మొదలైంది

- నిర్మాత, దర్శకత్వం కాంగ్రెస్ పార్టీదే
- 6 గ్యారంటీలపై చర్చను దారి మళ్లించేందుకు కొత్త ఎత్తుగడ
- బీఆర్ఎస్ అవినీతి, కుటుంబ పార్టీ...
- ఆ పార్టీతో బీఆర్ఎస్ పొత్తు ప్రసక్తే లేదు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ముమ్మాటికీ దేశద్రోహమే
- భారతసైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి
- ఈసారి బీజేపీకి అవకాశమిచ్చేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రులు చేసినా బీజేపీని అడ్డుకోలేవు
- 14 పంటలకు ఎమ్మెస్పీ పెంపు హర్షణీయం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్....

**కరీంనగర్ వెలుతురు మే 31:** కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై కాంగ్రెస్ పార్టీ దర్శకత్వంలో కల్వకుంట్ల కవిత ప్రధాన పాత్రధారిగా ‘చార్ పత్తా’ సినిమాను నడిపిస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ప్రజలకు ఎలాంటి మేలు కలిగించని ఇట్లా డ్రామాలతో సాధించేదేమీలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్రమైన ఆగ్రహంతో ఉండటంతో వాళ్ల ద్రుష్టిని మళ్లించేందుకు ఇట్లాంటి ఎత్తుగడ వేస్తోందని విమర్శించారు. శనివారం రోజున కరీంనగర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో, చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో, బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో వివిధ అభివ్రుద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ

**భోపాల్,మే31( వెలుతురు):** పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్




## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు


- కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు
- నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా
- బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ
- ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం
- తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ
- నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,మే31( వెలుతురు):** కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత

## పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

- జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదు
- వెంటనే వ్యూహాన్ని మార్చి పైచేయి సాధించాం
- ఎయిర్ నష్టాలపై చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్




**న్యూఢిల్లీ,మే31( వెలుతురు):** ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారత్ కొన్ని ఎయిర్ నష్టాలను చవిచూసినట్లు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ శనివారం అంగీకరించారు. అయితే, భారత్‌కి చెందిన 6 ఫైటర్ జెట్స్‌ని కూల్చేశామనే పాకిస్తాన్ వాదనల్ని మాత్రం ఆయన తిరస్కరించారు. అవి పూర్తిగా తప్పు అని చెప్పారు. తొలిసారిగా,

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు




- తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
- ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్

**హైదరాబాద్,మే31( వెలుతురు):** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన

## త్రాగునీటి సమస్య తీర్చడానికి కృష్ణ గోదావరి ద్వారా 15 టిఎంసిల నీరు హైదరాబాద్ కు తరలింపుకు ప్రభుత్వం కృషి

- అర్హులైన పేదలకు రెండు పడకల గదులు అందిస్తాం
- భూగర్భ జలాలను పెంచేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు
- 300 గజాలు విస్తీర్ణం గల ఇంటిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి
- సీజనల్ వ్యాధుల ప్రజల అప్రమత్తంగా ఉండాలి
- జిల్లాలోని 169 బస్తీ దావఖానాలల్లో అందుబాటులో మందులు
- సన్న బియ్యం పంపిణీ తో సంతోషం వ్యక్తం చేస్తున్న పేదలు
- నూతన రేషన్ కార్డులకు సర్వే చేపట్టాం
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, వెలుతురు మే 31:** హైదరాబాద్ నగరవాసుల తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృష్ణ గోదావరి నుండి 15 టిఎంసిల నీరు అందించినందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం జిహెచ్ఎంసి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి సమీక్షా సమావేశం మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షాతన జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై చర్చించారు. రాజీ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, సివిల్ సప్లై, వైద్య ఆరోగ్యం, ఎలక్ట్రిసిటీ, విద్య తదితర అంశాలపై చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి కేటగిరీల వారీగా రుణాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

హైదరాబాద్ జిల్లాలో 41,726 మంది నిరుద్యోగ యువతకు రుణాలు అందించాలని లక్ష్యం కాగా 1,25, 595 మంది నిరుద్యోగ యువకులు దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో రాజీవ్ యువశక్తి పథకానికి రూ. 6230.52 కోట్లు కేటాయించిందని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో జన సాంద్రత పెరుగుతున్న నేపథ్యంలో అన్ని నియోజక వర్గాల్లో అభివృద్ధి సంక్షేమ

## టెన్త్ పరీక్షల నిర్వహణలో చంద్రబాబు,లోకేష్ పెయిల్

- పేపర్లను కూడా సక్రమంగా దిద్దించలేని అసమర్థులు
- మీ వల్ల ఎందరో విద్యార్థులు, తల్లిదండ్రులకు క్షోభ
- ఎక్స్ వేదికగా తీవ్ర విమర్శలు గుప్పించిన జగన్

**అమరావతి,మే31( వెలుతురు):** టెన్త్ పరీక్షల నిర్వహణలో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టు



## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

- సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం
- దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపిలోనే పెన్షన్లు
- జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు
- గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు
- కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు

**కోనసీమ,మే 31( వెలుతురు):** కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్ని పెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. పర్యటించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్దిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం



## 15 రోజుల పాటురెండు పూటలా రేషన్ పంపిణీ

- పకడ్బందీగా రేషన్ దుకాణాల నిర్వహణ
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి

**అమరావతి,మే31( వెలుతురు):** చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీని ప్రతిష్టాత్మకంగా చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ–సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో



వెలుతురు ఎడిటోరియల్ https://epaper.velthuru.com

# సంపాదకీయం..

## తెలంగాణ అభివృద్ధి ఎజెండా కావాలి !

తెలంగాణ ఏర్పడి 11 ఏల్లు పూర్తయ్యాయి. ఇంకా అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఉమ్మడి ఎపితో పోలిస్తే సమస్యలు కూడా బాగా పెరిగాయి. అప్పుల భారం ప్రభుత్వాన్ని కదలనీయడం లేదు. ఉన్నంతలో మెరుగైన పాలన ఇవ్వాల్సిన అవసరం సిఎం రేవంత్ రెడ్డిపై ఉంది. ఎప్ఉడూ రాని అవకాశం రేవంత్ రెడ్డికి వచ్చింది. దీనిని అవకాశంగా తీసుకుని తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా పనిచేయాలి. అయితే కాంగ్రెస్‌లో పేరుకే మంత్రులు అయినా..అంతా ముఖ్యమంత్రి లాగే వ్యవహరిస్తారు. సిఎంకు ఇవ్వాల్సిన గౌరవం అంతంత మాత్రమే. ఈ క్రమంలో పార్టీపైనా, ప్రభుత్వంపైనా రేవంత్ రెడ్డి ఇంకా పట్టు సాధించలేదు. దుబారా ఖర్చులపై కెసిఆర్‌ను నిందించిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడుచేస్తున్నది కూడా అదే. దుబారా ఖర్చులను తగ్గించకుంటే అప్పుల ఊబిలోంచి బయటపడలేం. ఓటు బ్యాంక్ రాజకీయాలు పక్కన పెట్టి నేలపై నడిచేలా చేసుకోవాలి. జూన్ 2న అవతరణ దశాబ్ది దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ కఠిన నిర్ణయాలతో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి ముందుకు సాగాలి. వివిధ రంగాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా తెలంగాణ పురోగమనంలో కీలక అడుగులు వేయాలి. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దుకుంటూనే తెలంగాణ ముఖచిత్రం మార్చేలా నిర్ణయాలకు శ్రీకారం చుట్టాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను సమీక్షించుకుని ముందుకు సాగడం అలవర్చుకోవాలి. సిఎం రేవంత్‌పై ప్రజలు విశ్వాసాన్ని ఉంచినందున.. అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో అమలు చేయాలి. తెలంగాణ కోటి రతనాల వీణగా భాసిల్లా లంటే అందుకు కావలసిన సంకల్పబలాన్న చాటాలి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి.ఉచిత విద్యుత్ పథకం మంచిదే అయినా సమీక్షించుకుని పక్కాగా అమలు చేయాల్సి ఉంది. ఉచిత విద్యుత్‌కు విఘాతం కలిగించకుండా మీటర్లు పెట్టి విద్యుత్ వాడకాన్ని లెక్కించుకోవడం అన్నది అకౌంటబులిటీని తెలియ చేస్తుంది. ఇదే తరహాలో తెలంగాణలో మీటర్లు పెట్టి ఏ రైతులకు ఎంత పొలం ఉంది.. వారు ఏ పంటలు వేస్తున్నారో లెక్కలు తీయాలి. ఏ పంటకు ఎంత విద్యుత్ అసవరమో అన్నది గుణించాలి. అన్నింటికి మించి పాతబస్తీలో అక్రంగా వాడుతున్న కరెంట్‌పై కన్నేయాలి. ఇలా దౌర్జన్యం చేస్తున్న వారిని పట్టుకుని కేసులు పెట్టాలి. దొంగ కరెంట్ వాడకం అన్నది నేరంగా గుర్తించి, దీనిని అరికట్టగలగాలి. లేకుంటే బిల్లులు కట్టే వారిపైనే అధిక భారం పడుతూ పోతోంది. ఇదే సందర్భంలో ఖజానాకు భారంగాను, ప్రజలకు భారంగానూ మారుతున్న పథకాలను సమీక్షించుకోవడంలో తప్పులేదు. విద్యుత్ వాడకంపై నియంత్రణ లేకుంటే ఉచిత పథకాలు మెడకు చుట్టుకుంటాయి. ఇదే సందర్భంలో దుబారాను అరికట్టకపోతే మరింత భారం తప్పదు. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్తిస్తుంది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నర పనితీరును పరిశీలిస్తే.. ప్రజా స్వామ్యయుతంగా ముందుకు సాగుతున్నదనే చెప్పాలి. కలిసి చర్చించిడం, ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామం. అలాగే పైనుంచి కాంగ్రెస్ అధిష్టానం కర్ర పెత్తనం కారణంగా స్వతంత్రించి నిర్ణయాలు తీసుకోవడంలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ ఏర్పడ్డ తొమ్మిదన్నరేళ్ల కెసిఆర్ పాలనలో అఖిలపక్షాలు లేవు. సంప్రదింపులు లేవు. చర్చలు లేవు. ఏదైనా ఏకపక్ష నిర్ణయాలు... ఫామ్‌హౌజ్ చర్చలు అన్నచందంగా పాలనసాగింది. ప్రజాస్వామ్యాన్ని పాతరేసిన కల్వకుంట్ల వారు ఇప్పుడు ప్రజల గురించి మాట్లాడడం ప్రజలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు. ఇకపోతే ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని చర్చించాలి. ప్రజలకు తెలియచేయాలి. ఏకపక్ష నిర్ణయాలు సరికాదని గుర్తించాలి. సిఎం రేవంత్ రెడ్డి కూడా ముమ్ముందు మరింత పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా నిర్ణయాలు తీసుకుని ఆదర్శ పాలనకు శ్రీకారం చుట్టాలి. పథకాలతో పాటు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని సిఎం రేవంత్ పలుసందర్భాల్లో ప్రస్తావిస్తూనే ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకునే పథకాలు సాగాలి. దుబారా ఖర్చులు తగ్గించాలి. ఇక పాలనా పరంగా ఉన్న అనేకానేక సమస్యలను కూడా ప్రజా ప్రతినిధులు, క్షేత్రస్థాయి నాయకులతో చర్చించి నిర్ణయాలు తీసుకుని ప్రజలకు మేలు జరిగేలా చేయాలి. ఏయే అంశాలపై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో వాటిని ముందుకు చర్చించాలి. తెలంగాణ ఏర్పడ్డ తరవాత గత దశాబ్ద కాలం పరిశీలిస్తే సిఎం కెసిఆర్ కీలక నిర్ణయాలు తీసుకుని ప్రజలకు సంబంధం లేకుండా పాలన చేశారు. దీంతో అప్పులు చేసి తెలంగాణను అథఃపాతాళానికి నెట్టారు. కాళేశ్వరం లాంటి నిర్మాణాలు గుదిబండగా మారాయి. దీనిపై మాట్లాడితే.. తెలంగాణ పరువు తీస్తున్నారని కెటిఆర్, హరీష్ రావులు అంటున్నారు. అప్పులు చేసినట్లు చెబితే తప్పెలా అవుతుందో చెప్పాలి. ప్రధానంగా సాగునీటి రంగంలోనూ, విద్యుత్ రంగంలోనూ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పి, ఆయా రంగాల్లో పెద్ద ఎత్తున అప్పులను చేశారు. ఆర్థిక పరమైన నిర్ణయాల్లో విచ్చలవిడి కారణంగా రాష్ట్రంలో మరిన్ని సమస్యలకు దారితీసింది. ఇప్పుడు అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ సమస్యలపై రేవంత్ ప్రత్యేక దృష్టి సారించాల్సి అవసరం ఉంది. ఇక రైతు రుణమాఫీ అన్నది కూడా నిరంతరాయంగా కొనసాగించడం సరికాదు. రైతులకు కావాల్సింది మాఫీలు కాదు.. పంటలు పండగానే కొనుగోలుచేసి వారు రోడ్డెక్కకుండా చేయగలగాలి. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. రైతులు రోడ్డెక్కి ఆందోళనలుచేస్తుంటే అక్కడికి వెల్లి రైతులను పరామర్శించి సమస్య తెలుసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. ఇకపోతే వర్షాల సీజన్ త్వరగా ప్రారంభం అయినందున విత్తనాలు, ఎరువుల అందుబాటులో ఉంచాలి. ఏ పొలంలో ఏ పంట వేయాలన్నది క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల ద్వారా చెప్పించాలి.అదేపనిగా వరి వేయడం కాకుండా డిమాండ్ ఉన్న పంటలను పండించేలా..వాటిని కొనుగోలు చేస్తామన్న భరోసాను రైతులకు కలిగించాలి. మార్కెట్ యార్డులు, రైతు సంఘాలను బలోపేతం చేయాలి. కెసిఆర్ హయాంలో రైతుబంధు సమితి నేతలు ఏనాడూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి రైతుల సమస్యలపై ఆరా తీయలేదు. అలాకాకుండా రైతులు ఏం కోరుకుంటున్నారో చేయగలగాలి. క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుని పనిచేయని ఉత్సవ విగ్రహం లాంటి నేతలను పక్కన పెట్టాలి. అలాగే ఉచిత విద్యుత్‌పైనా నియంత్రణ ఉండాలి. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టి విద్యుత్ వినియోగాన్ని అంచనా వేయాలి. అలాగే వ్యవసాయానికి నిజంగానే ఎంత కరెంట్ అవసరమో అంతే ఉచితంగా ఇవ్వాలి. దుబారాకు కళ్లెం వేయకపోతే దాని ప్రభావం కూడా ఆర్థిక వ్యవస్థపై తీవ్రంగా ఉంటుంది. ఉచిత బస్సులను కూడా తాహతును బట్టి,పేద,బడుగు మహిళలకే పరిమితం చేయాలి. అప్పుడే దానికి అర్థం పరమార్థం ఉంటుంది.

# గుదిబండ పథకాలకు పాతరేయాలి

### ఆర్థిక భారం తగ్గించుకుంటే మంచిది

**హైదరాబాద్,మే31( వెలుతురు):**

ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిన క్రమంలో ఇప్పటికే జీతాలకు, పెన్షన్లకు కష్టంగా మారింది. పథకాల అమలు కూడా భారంగా మారబోతున్నది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెటీలు కూడా ఆర్థికంగా ఇరుకున పెట్టేవే. వాటిని అమలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విపక్షఆలు ఆరు గ్యారెంటీలపై నిలదీస్తున్నాయి. అయినా అవి సానుకూలమైతేనే ముందుకు సాగాలి. ముఖ్యంఆ ఆర్టీసికి గుదిబండా మారిన ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి మహాలక్ష్మి పథకాన్ని కేవలం పేదలకు మాత్రమే పరిమితం చేయాలి. మిగతా వారికి అర్థను బట్టి డబ్బులతో కూడా పాస్‌లు అందచేయాలి. దుబారా పథకాలను పక్కన పెట్టే నిర్ణయాలను రేవంత్ సర్కార్ తీసుకోవాలి. ఈ విషయంలో ఎంతటి కష్టమైనా నిర్ధయగా వ్యవహరించాలి. రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రేషన్ కార్డుదారుల్లో సగం మంది అనర్హులు ఉన్నారు. వారిని గుర్తించి ఏరిపారేయాలి. అలాగే రూపాయికే కిలో బియ్యాన్ని సమీక్షించాలి. కనీసం పదిరూపాయలకు కిలో బియ్యం అందించడం ద్వారా ఆర్థిక భారాన్ని తప్పించుకోవచ్చు. దుబారాను అరికట్టవచ్చు. ఈ క్రమంలో పథకాలను సమీక్షించుకుని కఠిన నిర్ణయాలతో ముందుకు సాగాలి. ప్రధానంగా జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు ఆర్థికంగా భారంగా మారింది. అలాగే అడ్డదిడ్డంగా మారింది. 10 జిల్లాలు ఉన్న తెలంగాణను పాలనా వికేంద్రీకరణలో భాగంగా 33 జిల్లాను చేశారు. వీటి సంఖ్యను కుదించాలి. మరీ జిల్లాల సంఖ్యపెరగడంతో కలెక్టర్ల ప్రాధాన్యత తగ్గింది. దేశంలో ఇంతటి అరుదైన నిర్ణయం తెలంగాణలో మాత్రమే జరిగింది. ఆశలను కల్పించడం వేరు.. వాటిని సాకారం చేయడం వేరు. తెలంగాణ కలను సాకారం అయిన సందర్భంలో జిల్లాల విభజన అన్నది పద్దతి ప్రకారం జరగలేదు.ఇలా అనేక విషయాలను సమీక్షించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం. ఒక్కో మెట్టు ఎక్కుతూ ఒక్కో హామీని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తూనే, ఆర్థికంగా నిలదొక్కుకోగలగాలి. ప్రజలు భాగస్వాములైతే తెలంగాణ పురోభివృద్ధి లో కీలకం




కానుంది. ఇక మరో విశేషమేమంటే సమైక్య రాష్ట్రం అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అనేక పథకాలను, చట్టలాను మార్పు చేసుకుంటే తెలంగాణ అస్తిత్వానికి అనుగుణంగా సాగగలదు. పేదలు కూడా గౌరవంగా బతికేలా అందరికీ ఇళ్లు కట్టించే ఆలోచన మంచిదే. అయితే ప్రజలు స్వయం సమృద్ధితో ఎదిగిలే పథకాలు రూపొందించాలి. రెండు పడకగదుల ఇళ్లు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందిలో కొత్త ఆశలు చిగురింపజేశాయి. అయితే అది సాకారం కాలేదు. ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు అలా కాకుండా చూసుకోవాలి. ఇదే సందర్భంలో గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకునే తరుణం ఇది. అనేక పథకాలు గుదిబండగా ఉన్నాయి. ఆర్థికంగా దెబ్బ తీస్తున్న పథకాలను సమీక్షించుకోవాలి. లేకుంటా ఖజానాపై మరింతగా తీవ్ర ప్రభావం పడనుంది. అలాగే దండగ మారి పథకాలను సమీక్షించుకోవాలి. కిలో రూపాయి బియ్యం పథకం తక్షణం సవరించాలి. కొత్త కార్డులు ఇచ్చే ముందు పాతకార్డుల్లో ఎంతమంది అర్హులో తేల్చాలి. అలాగే రైతు భరోసాలో అనర్హులను కూడా తొలగించాలి. పెన్షన్ స్కీమ్‌ను 60 ఏళ్లనుంచే మొదలు పెట్టేలా కొనసాగించాలి. అందులోనూ అనర్హులను గుర్తించే ప్రక్రియ చేపట్టాలి. లేకుంటే ఇవన్నీ కూడా ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. ఆరోగ్యశ్రీ ని అందుబాటులోకి తేవడం మంచిదే అయినా..క్షేత్రస్థాయిలో ఆస్పత్రులను కూడా బలోపేతం చేయాలి. గతంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పునరుద్ధరించి పటిష్టం చేయాలి. చేపట్టిన పనిని చివరి వరకు వదలకుండా చేసే ధైర్యం, స్థయిర్యం ఉన్న సిఎంగా రేవంత్ పేరు తెచ్చు కోవాలి. ఆర్థిక సంస్కరణల్లోనూ ముందుండాలి. ఈ సారి కూడా రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చింది. అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే పంటల కొనుగోళ్లలో జాప్యం కారణంగా రైతులు నష్టపోతున్నారు. ఇవన్నీ సమీక్షించుకుంటేనే ప్రజలకు మేలు చేసిన వారు అవుతారు. విత్తనాల కోసం పోరాడుతున్న వారికి స్వాంతన కలిగేలా తక్షణ చర్యలకు దిగాలి.

# కెసిఆర్ మోడల్ అభివృద్ధే కావాలి

- కాంగ్రెస్ అభివృద్దిని గమనించండి
- కాంగ్రెస్, బిజెపిల తీరుతో వెనకబాబు: వేముల



**నిజామాబాద్,మే31( వెలుతురు):**

కెసిఆర్నమూనాలోనే తెలంగాణ అభివృద్ధి వేగంగా సాగిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం వంటివన్నీ అటకెక్కడంతో మళ్లీ పాత తెలంగాణ ముందుకు వచ్చిందని అన్నారు. తెలంగాణ అవతరణ ఉత్సవాలకు వెళుతున్న వేళ పథకాలను సమీక్షించి సాగాలని అన్నారు. నిజామాబాద్ లాంటి పట్టణంలో ఐటి సెంటర్‌తో పాటు, పరిశ్రమలకు అవకాశం ఏర్పడింది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే అని మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. భారీ పరిశ్రమలొచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు వచ్చాయని, పల్లె, పట్టణాలు ప్రగతి సాధించాయని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఏం సాధించిందనే వారికి అభివృద్ధితో సమాధానం చెబుతామని అన్నారు. తమను విమర్శిస్తున్న వారు తాముచేసిన అభివృద్దిని కూడా ప్రస్తావించాలని అన్నారు. దండుగన్న వ్యవసాయం పండుగైందని నిరూపించామని వివరించారు. తెలంగాణలో ధాన్యం దిగుబడులు పెరగడానికి కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలే కారణమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణకు చేసిందేవి ౹ా లేదన్నారు. తాము చేసిన అభివృద్ధిని కొనసాగిస్తే సమస్యలు రావని అననారు. బిజెపి పాలనలో ఉన్న రాష్ట్రాల్లో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పథకం చూపాలన్నారు. సంపద పెంచడం, పేదలకు పంచడం కేసీఆర్‌కు మాత్రమే చేసి చూపారని అన్నారు. దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న మోదీకి అభివృద్ధి గురించి ఏం తెలుసని అన్నారు. సొమ్ము రాష్ట్రాలది, సోకు మోదీది అన్నట్లుగా మారిందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రైతులకు 24 గంటల ఉచిత కరెంటొచ్చిందని, ఇంటింటికీ నల్లాల ద్వారా మిషన్ భగీరథ నీళ్లొచ్చాయని అన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు బాగుపడ్డాయని, ఆ చెరువుల్లో చేపలు పెరుగుతూ మత్స్యకారుల జీవితాల్లో వెలుగొచ్చిందని, గొర్రెల సంపదతో గొల్లకురుమల వాకిళ్లు కళకళలాడాయని వివరించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లు జరిగాయని తెలిపారు. ఎంపీ అర్వింద్ జిల్లాకు పట్టిన చీడ అని, కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ అభివృద్దిని పట్టించుకోకుండా విమర్శలు చేయడం పనిగా పెట్టుకున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై చర్చకు తాము సిద్దమని అన్నారు.

# మే 31న నో స్మోకింగ్ డే

- యువత స్మోకింగ్‌కు దూరం కావాలి

**విజయవాడ,మే31( వెలుతురు):**

ఫ్యాషన్ ముసుగులో భావిభారతం పొగచూరుతోంది. ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని నిర్వీర్యం చేసే అంశాల్లో పొగాకు వాడకం ఒకటి. ఈ మహమ్మారి ఏటా కొన్ని లక్షల మంది జీవితాలను కబళిస్తుంది. క్యాన్సర్ రూపేణా మరణాలను కొనితెస్తోంది. ఆధునిక సమాజంలో పొగ తాగడం ఫ్యాషన్‌గా మారింది. 1989 నుండి మే 31న ప్రతి సంవత్సరం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటారు. అయినా మన దేశంలో పొగాకును పూర్తిగా నిషేధించే పరిస్థితులు లేవు.పొగాకు వాడకం మీద ప్రజల్లో చైతన్యం తీసుకురావడం తప్ప మరే మార్గం లేదంటారు విశ్లేషకులు. అభివృద్ధి చెందిన దేశాలలో పొగత్రాగేవారి సంఖ్య స్థిరంగా ఉండగా అభివృద్ధి చెందుతున్న మనదేశంలో వీరి శాతం రోజురోజుకీ గణనీయంగా పెరుగుతోంది.

అమెరికాలోని వ్యాధి నిరోధక ,నియంత్రణ కేంద్రం పొగాకు వినియోగాన్ని నిరోధించగలిగే వ్యాధి కారకాలలో ప్రధానమైనదిగా, ప్రపంచవ్యాప్తంగా సంభవించే అకాల మరణాలకు ముఖ్యమైన కారణంగా పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 మే 15న ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఏప్రిల్ 7, 1988న మొదటి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా ఉండాలని పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 40వ వార్షికోత్సవం కావడంతో ఈ తేదీని ఎంచుకున్నారు. ఆ తర్వాత 1989 మే 17న ప్రపంచ ఆరోగ్య సంస్థ మే 31ను వార్షికంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక




దినోత్సవంగా పిలవాలని పిలుపునిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పొగాకు కొన్ని వందల రకాల హానికర రసాయనాలతో కూడుకున్నదే కాక నికోటిన్, బూడిద, అధికంగా అనర్థాలకు గురి చేసే కార్బన్ మోనాక్సైడ్ దీనిలో ఎక్కువగా ఉంటాయి. పొగాకు ఊపిరితిత్తులను విపరీతంగా ప్రభావితంచేస్తాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని మాత్రమేకాకుండా, శరీరంలోని అన్ని అవయవాలను క్రమంగా నాశనం చేస్తుంది. పొగాకు వినియోగం వలన కలిగే నష్టాలలో ముఖ్యమైనవి ఊపిరితిత్తుల కాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు. అంతేకాకుండా ధూమపానం వల్ల నంపుసకత్వం వస్తుందని తాజా పరిశోధనలు వెల్లడించాయి. సహజంగా పురుషులలో ధూమపానం ఎక్కువగా ఉన్నా యుక్త వయస్కులలో ఈ లింగభేదం ఎక్కువగా లేకపోవడం గమనార్హం.ప్రతి సంవత్సరం ఈ రోజున ప్రపంచ మంతటా 'నో స్మోకింగ్ డే' నిర్వహించడం ఆనవాయితీగా మారింది. పొగాకు రాహిత సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 18 సంవత్సరాల వయస్సులోపువారికి పొగాకు ఉత్పత్తులు అమ్మడం ప్రభుత్వం నిషేధించింది. సిగరెట్ అండ్ అదర్ టబాకో ప్రోడక్ట్స్ యాక్ట్ లోని సెక్షన్ 4 బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయకూడదని స్పష్టం చేస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం తద్వారా పొగతాగే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించాల్సి ఉంది.

(మొదటి పేజీ తరువాయి..)

## రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజనాభివృద్ధికి పెద్దపీట


ఆశ్రమ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ...ఇందిరాగాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధికి సుమారు 25 లక్షల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని తెలిపారు.ఆ భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు. భూ భారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి మళ్లీ గిరిజనులకు స్వాధీనం చేస్తామని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ధి కోసం కాంగ్రెస్ కొత్త విధానాలతో పథకాలను ప్రవేశ పెడుతున్నదని పేర్కొన్నారు. ప్రజల, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇచ్చిన హామీ మేరకు ధరణి స్థానంలో భూ భారతిని అమలు చేస్తున్నదని అన్నారు. గిరిజన ప్రజల హక్కులపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గిరిజన బిడ్డ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఏఐసిసి సభ్యురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపిలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, పినపాక, అశ్వారావుపేట, డోర్నకల్ ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, డాక్టర్ జాటోత్ రాంచందర్‌నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు. భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండోర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

## పోరాటంలో నష్టం జరగడం సాధారణమే

సైన్యం భారత్ కొన్ని విమానాలు కోల్పోయినట్లు ... ఘర్షణల్లో మొదటి రోజు ఎయిర్ నష్టాలను చవిచూసిన తర్వాత భారత్ తన వ్యూహాలను మార్చుకుందని, మూడు రోజుల తర్వాత పొరుగువారు కాల్పుల విరమణ ప్రకటించే ముందు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని స్థాపించిందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ చెప్పారు. బ్లూమ్‌బెర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చౌహాన్ మాట్లాడుతూ.. జెట్స్ కూలిపోవడం ముఖ్యమైన విషయం కాదని, అవి ఎలా, ఎందుకు కూలిపోయాయన్నదే ముఖ్యమని చెప్పారు. తద్వారా సైన్యం తన వ్యూహాలను మెరుగు పరుచుకుని మళ్లీ దాడి చేయగలదని చెప్పారు. మే మొదటి వారంలో ఆపరేషన్ సిందూర్ లో భాగంగా భారత్ యుద్ధవిమానాలను కోల్పోయిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. మంచి విషయం ఏంటంటే, మేము చేసిన వ్యూహాత్మక తప్పులను అర్థం చేసుకున్నాము, సరిదిద్దుకున్నాము, రెండో రోజుల్లో తర్వాత దాడిని మళ్లీ అమలు చేశాము. మేము మా అన్ని యుద్ధవిమానాలను సుదూర లక్ష్యాల వైపు నడిపామని అన్నారు. మే 7, 8, 10 తేదీల్లో పాకిస్తాన్ లోకి వెళ్లి వారి వైమానిక స్థావరాలపై ఖచ్చితమైన దాడులు నిర్వహించామని, మే 10న అన్ని రకాల ఆయుధాలతో అన్ని రకాల విమానాలను దాడులు చేశాయని చెప్పారు. అయితే, ఘర్షణ సమయంలో పాకిస్తాన్‌కి చైనా నుంచి వాస్తవ సహాయం లభించలేదని వెల్లడించారు. పాక్‌తో ఘర్షణ ఆగిపోయినప్పటికీ, మళ్లీ ఉగ్రదాడి జరిగితే భారత్ ఖచ్చితంగా నిర్ణయాత్మకంగా స్పందిస్తుందని ఆయన చెప్పారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ప్రస్తుతం ఆసియా-పసిఫిక్ భద్రతా శిఖరాగ్ర సమావేశమైన షాంగ్రిలా డైలాగ్‌కు హాజరవుతూ సింగపూర్‌లో ఉన్నారు. దీనికి ముందు, మే 11న జరిగిన మీడియా సమావేశంలో భారత వైమానిక దళం డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎయిర్ ఆపరేషన్స్, ఎయిర్ మార్షల్ ఎకె భారతి, ఆపరేషన్ సిందూర్ సమయంలో విమాన నష్టాల గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, 'పోరాటంలో నష్టాలు ఒక భాగం' అని పేర్కొన్నారు, అయితే అన్ని ఐఎఎఫ్ పైలట్లు సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చారని ధృవీకరించారు. ఇదే విషయంపై భారత వాయుసేనలో డైరెక్టర్ జనరల్ ఎయిర్ మార్షల్ ఏకే భారతీ గతంలోనే స్పందించారు. నష్టం జరగడమనేది పోరాటంలో భాగమేనన్నారు. అయితే, వాయుసేన పైలట్లందరూ సురక్షితంగా తిరిగి వచ్చారని చెప్పారు. తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ సిందూర్‌పై సాయుధ దళాలు ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఎయిర్ మార్షల్ ఈ విధంగా స్పందించిన సంగతి తెలిసిందే.




# కల్వకుంట్ల ఆర్ట్స్ పతాకంపై... "చార్ పత్తా" సినిమా మొదలైంది





కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో డ్రిల్లింగ్ మిషన్ లు పంపిణి చేస్తున్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

గతంలో కరీంనగర్ లోని అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ప్రశాంతనగర్ లోని వడ్డెర బస్తీలో 13 గుడిసెలు పూర్తిగా, మరో 12 గుడిసెలు పాక్షికంగా దగ్ధమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో కేంద్ర మంత్రితోపాటు నాటి మేయర్ సునీల్ రావు బాధితులను పరామర్శించి తాత్కాలిక షెల్టర్ ఏర్పాటు చేశారు. అందరికీ నిత్యావసర వస్తువులన్నీ అందించారు. అట్లాగే ఇండ్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం అందించారు. ఈరోజు వారి బతుకు దెరువుకు అవసరమైన 13 డ్రిల్లింగ్ మిషన్లను ఎంపీ లాడ్స్ నుండి కొనుగోలు చేసి బాధితులకు పంపిణీ చేశారు.

గంగాధర మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.2.63 కోట్ల వ్యయంతో 23 గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినం. అందులో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీ పనులను స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. అట్లాగే రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లెలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద 2 కోట్ల 33 లక్షల కోట్ల నిధులతో చేపట్టిన హైలెవెల్ బ్రిడ్జి పనులకు స్థానిక ఎమ్మెల్యేతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గంలో 2.64 కోట్ల జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 23 గ్రామ పంచాయతీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. ప్రజల ఇబ్బందులను గుర్తుంచుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తున్నాం. అందులో భాగంగానే రూ.30 లక్షలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ని ప్రారంభించుకున్నాం. రాబోయే రోజుల్లో సీఆర్ఐఎఫ్ నిధులతో ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు క్రుషి చేస్తాం. ఇక ఇతర విషయాల్లోకి వస్తే... పంటలకు మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ రైతాంగం పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం. బీజేపీ అధికారంలోకి వస్తే రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2014లో బీజేపీ ఇచ్చిన హామీని మోదీ నెరవేరుస్తున్నారు. అందులో భాగంగానే ఈ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్పీ) పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెంచిన ధరల ప్రకారం, వడ్లకు కనీస మద్దతు ధర క్వింటాల్‌కు 69 రూపాయలు పెంచారు. పెంచిన ధరతో కలిపి సాధారణ వడ్లకు ఎంఎస్పీ 2,369 రూపాయలు, 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు 2,389 రూపాయలైంది. యూపీఏ హయాంలో వడ్లకు కనీస మద్దతు ధర రూ.1310 ఉంటే...మోదీ హయాంలో రూ.2389లకు పెరిగింది. అంటే గతంలో ఇచ్చిన హామీ మేరకు ఎంఎస్పీ 81 శాతం పెంచారు. వీటితోపాటు పత్తి 589 రూపాయలు, నువ్వులు రూ. 579 రూపాయలు, మొక్కజొన్న 2,400 రూపాయలదాకా కనీస మద్దతు ధర పెంచినం.. నూనెగింజల విషయానికొస్తే పల్లీలకు 480 కు, సన్ ఫ్లవర్ కు 441, సోయాబీన్ కు 436 ల చొప్పున కనీన మద్దతు ధర పెంచినం. పప్పుధాన్యాల విషయానికొస్తే కందులకు 450, పెసరపప్పుకు 86లు, మినుములకు 400 రూపాయలు అదనంగా ఎమ్మెస్పీ పెంచినం. మోదీ ప్రభుత్వం వచ్చాక వడ్లకు 81 శాతం, జొన్నలకు 147 శాతం, సజ్జలకు 122 శాతం రాగులకు 226 శాతం, మొక్కజొన్నకు 83 శాతం, పెసర్లకు 95 శాతం, పల్లీలకు 82 శాతం కనీస మద్దతు ధర పెరిగింది.

వీటితోపాటు యూరియా ధర మార్కెట్లో విపరీతంగా



గంగాధర మండలం మధురనగర్ లో సీసీ రోడ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

పెరిగినప్పటికీ ఆ భారమంతా కేంద్రమే భరిస్తూ రైతులకు సబ్సిడీపై అందిస్తూ రైతులకు ఒక్కో ఎకరానికి 18 నుండి 20 వేల రూపాయలదాకా పెట్టుబడి భారాన్ని తగ్గించింది. ఇగ పండించిన వడ్లను పూర్తిగా కేంద్రమే కొనుగోలు చేస్తోంది. గత పదేళ్లలో వడ్ల కొనుగోలు కోసమే దాదాపు 2 లక్షల 29 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది.

రాబోయే రోజుల్లో రైతులను ఆదుకునేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఈ విషయంలో కేంద్రం చేయాల్సిందంతా చేస్తున్నా, తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేసింది. యాసంగి వడ్లకు సంబంధించి రైతులు ఎన్ని బాధలు పడ్డరో కళ్లారా చూసినం. వానలతో పండించిన పంట కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతుంటే కనీసం టార్పాలిన్లు కూడా ఇయ్యకుండా రైతులను వేధించిర్రు. తాలు, తడిసిన వడ్లని సాకు చూపుతూ క్వింటాలుకు పది కిలోలదాకా కటింగ్ చేసి రైతులను దోచుకున్నరు. ఇగ బోనస్ పైసలిస్తమన్నరు. ఇంతవరకు నయాపైసా ఇయ్యలే. అసలు వడ్ల కొనుగోలు పైసలే ఇంతవరకు రాలేదని రైతులంతా మొత్తుకుంటున్నరు. రైతుల విషయంలో కేసీఆర్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోంది. అన్నీ గాలికి వదిలేసి 18 నెలలుగా టైంపాస్ పొలిటిక్స్ చేస్తున్నారు. 6 గ్యారంటీలపై చర్చ జరుగుతుంటే ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొస్తున్నరు. బీఆర్ఎస్ సర్కార్ అవినీతి విషయంలో కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపిస్తామన్నారు. కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్, ఫాంహౌజ్, ఫార్ములా ఈ రేసు కేసుల విషయంలో కేసీఆర్, కేటీఆర్ లను అరెస్ట్ చేస్తామని చెప్పి మాట తప్పారు. కాంగ్రెస్ పై ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయింది. ఢిల్లీకి పోయి మూటలు అప్పగించడం తప్ప కాంగ్రెసోళ్లతో ఏదీ చేతగాదని తేలిపోయింది.

వేములవాడ రాజన్న ఆలయ పరిధిలో 18 గోవులు చనిపోవడంపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. గోవులను కూడా రక్షించకపోతే ఎట్లా? సరైన సౌకర్యాలు కల్పించి వాటిని కాపాడాల్సిన బాధ్యత వాళ్లపై లేదా? అట్లాగే గోవుల సంఖ్యకు తగినట్లుగా తగిన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకునేలా ఆలయ ఈవోతో మాట్లాడతా. అట్లాగే రాజన్న ఆలయంలో భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఆదాయం కూడా పెరుగుతున్నందున భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలే తప్ప భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలి.

రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు. భారత సైన్యం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచిపోషించేలా ఉన్నాయి. రాఫెల్ యుద్ధ విమానాలను వినియోగించింది భారత సైన్యం. వాటిని విమర్శించడమంటే భారత సైన్యంపై కాంగ్రెస్ కు నమ్మకం లేనట్లుగా భావించాల్సి ఉంటుంది. ఆర్మీ చీఫ్ పై విశ్వాసం లేదా? మాట్లాడితే ఇందిరాగాంధీ గురించి మాట్లాడతారు. ఇందిరా హయాంలో యుద్ధం జరిగితే పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయింది? పాకిస్తాన్ ఉగ్రవాదులను ఎందుకు విడిచిపెట్టారు? కాశ్మీర్ లో రెండు జాతీయ జెండాలు, రెండు రాజ్యాంగాలకు అనుమతి ఇచ్చిందెవరు కాంగ్రెస్సే కదా? పుల్వామా దాడిలో భారత సైనికులను చంపితే పాకిస్తాన్ భూభాగంలోకి చొరబడి ఉగ్రవాదులను మట్టుబెట్టిన చరిత్ర భారత సైన్యానికి ఉంది. అమెరికాలో సెప్టెంబర్ 11 దాడుల్లో



బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి వద్ద హై లెవెల్ బ్రిడ్జ్ శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ట్విన్ టవర్స్ పై ఉగ్రవాదులు దాడి చేస్తే 10 ఏళ్లదాకా ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకోలేకపోయింది. కానీ పెహల్ గాం ఘటన జరిగిన 15 నిమిషాల్లోనే పాకిస్తాన్ భూభాగంలోకి చొచ్చుకపోయి ఉగ్రవాదులను, ఉగ్రవాద శిబిరాలను మట్టుపెట్టిన గొప్ప చరిత్ర భారత సైన్యానికుంది.

ఈటల రాజేందర్, హరీష్ రావు భేటీ అయ్యారనే విషయం నాకు తెలియదు. ఇదంతా కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా. కవిత విషయంలోనూ ఇదే డ్రామా నడుస్తోంది. కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నిర్మాణ, దర్శకత్వంలో "చార్ పత్తా" సినిమా నడుస్తోంది. ఇందులో కేసీఆర్ ను జోకర్ గా మార్చారు. నేనడుగుతున్నా. కవిత ఎపిసోడ్ తో ప్రజలకు ఏమైనా మేలు జరుగుతోందా? మీడియా కూడా ఆలోచించాలి. 6 గ్యారంటీలపై చర్చ జరగకుండా చిట్ చాట్ ల పేరుతో ప్రజల దృష్టి మళ్లించే కుట్ర జరుగుతోంది.

మీకు తెలుసు కదా...గతంలో బీఆర్ఎస్ పాలనలో చాలా మంది ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్ లోకి వచ్చినప్పుడల్లా కేసీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమై బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని, నాకు కేంద్ర మంత్రి పదవి ఇస్తారని మాయ మాటలు చెప్పి వాళ్లను బీజేపీలోకి వెళ్లకుండా చేశారు. అసలు బీఆర్ఎస్ అంటేనే కుటుంబ, అవినీతి పార్టీ, అవినీతి పార్టీ. కవితను అరెస్ట్ చేయకుండా ఉండటానికి బీజేపీతో కలవడానికి బీఆర్ఎస్ ప్రయత్నించింది. కానీ అట్లాంటి అవినీతి, కుటుంబ పార్టీని మేం దగ్గరకు కూడా రానీయ్యలేదు. అసలు కుటుంబ పార్టీలకు బీజేపీ దూరం. ఇవన్నీ తెలిసే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కల్వకుంట్ల ఆర్ట్స్ ప్రొడక్షన్ లో కాంగ్రెస్ నిర్మాతగా, డైరెక్టర్ గా 'చార్ పత్తా' సినిమాను నడిపిస్తున్నరు. వాళ్లు ఎన్ని డ్రామాలాడినా బీఆర్ఎస్ ను దగ్గర తీసే ప్రసక్తే లేదు. ఆ పార్టీతో పొత్తు ఊసే ఉండదు.

ప్రజలు అన్నీ గమనించారు. కాంగ్రెస్ దొంగ హామీలను, బీఆర్ఎస్ మోసాలను కళ్లారా చూశారు. బాధలు పడ్డారు. అందుకే ఈసారి కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారు. దీంతోపాటు "అందరికీ ఇచ్చాం అవకాశం....ఈసారి బీజేపీకి ఇద్దాం అవకాశం"అని ప్రజలు నిర్ణయానికి వచ్చారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నాయి. వాళ్లెన్ని కుట్రలు చేసినా బీజేపీని అధికారంలోకి రాకుండా ఈసారి అడ్డుకోలేరు.

## కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. ది

తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళు లర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి.. రాజీవ్ యువవికాసం అని కాదు. వేరే రాష్ట్రం తెలంగాణ నీళ్లు తీసుకెళ్తుంటే మాట్లాడలేని పరిస్థితి రేవంత్‌ది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై రేవంత్ ఎందుకు మాట్లాడటం లేదు. గోదావరి నీళ్లు శాశ్వతంగా దూరం కాబోతున్నాయి. ఏపీ ప్రయోజనాల కోసమే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ పిడికిలి బిగిస్తేనే తెలంగాణ వచ్చింది. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ.. జూన్ 4న ఇందిరాపార్క్ దగ్గర మహాధర్నా చేపడుతున్నాం. గోదావరి జలాల్లో వాటా కాపాడకపోతే.. తెలంగాణ జాగృతి ఉద్యమిస్తుందని అన్నారు. కేంద్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని,లేకుంటే రైలురోకోలాంటికార్యక్రమాకలు వెనకాడమని అన్నారు.

## 15 రోజుల పాటు రెండు పూటలా రేషన్ పంపిణీ

పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్. రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## త్రాగునీటి సమస్య తీర్చడానికి కృష్ణ గోదావరి ద్వారా 15 టిఎంసిల నీరు హైదరాబాద్ కు తరలింపుకు ప్రభుత్వం కృషి

పథకాలు అలాగే నీటి నిల్వలు, ప్రజల అవసరాల మేరకు మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సన్న బియ్యం పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉగాది పండుగ రోజున సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని హైదరాబాద్లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున ఏప్రిల్ మాసంలో అందించలేకపోయామని మే మాసం నుండి 653 రేషన్ షాపుల ద్వారా ప్రతి నెల 14500 మెట్రిక్ టన్నుల బియ్యం అందిస్తున్నామని అన్నారు. వర్షాకాలం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో మూడు నెలల కు గాను 42,619 మెట్రిక్ టన్నుల సన్నబియ్యాన్ని కేటాయించడం జరిగిందని అందులోనుండి ఇప్పటివరకు 8440 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ షాపులకు అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ చేపట్టామని త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులో అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని అన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున అందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ స్థలాలు తక్కువగా ఉన్నందున ఇల్లు కట్టించేందుకు కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ ప్రత్యేక ప్రణాళికతో అర్హులైన పేదలకు ఇండ్ల నిర్మాణాలు చేపట్టి అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇప్పటికే కట్టిన 62500 పైగా ఉన్న రెండు పడకల గదుల ఇండ్లను ప్రభుత్వంతో చర్చించి మిగిలిపోయిన ఇళ్లను ఈనెల 15 వరకు పేదలకు పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అదేవిధంగా స్థలాలు ఉన్న పేదలకు అత్యంత ప్రాధాన్యతతో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వటం జరుగుతుందని అన్నారు. జూన్ 12 వరకు స్కూల్ యూనిఫామ్ లతోపాటు పాఠ్యపుస్తకాలు, టెస్ట్ బుక్స్ అందించడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో హైదరాబాద్ జిల్లాను వర్షపు నీటి ద్వారా భూగర్భ జలాలు పెంచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని ఆ దిశలో భాగంగా ప్రతి 300 గజాల ఇంటి స్థలం ఉన్నవారు ఇంకుడు గుంతలు చేపట్టే విధంగా జిహెచ్ఎంసి అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో 150 మాన్సూన్ ఎమర్జెన్సీ ప్రత్యేక బృందాలను ఏర్పాటుతోపాటు నిరంతర పర్యవేక్షణ అలాగే పటిష్ట చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రేటర్ 141 వాటర్ లాగిన్ పాయింట్స్ గుర్తించడం జరిగిందని అందులో 76 వాటర్ లాగింగ్ శాస్వత నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందనిఅన్నారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా హైదరాబాద్ జిల్లా 69 బస్తీ దవఖానా లలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచడం జరిగిందని బస్తీ దవఖానాలో ఇతర వ్యాధుల చికిత్స లకై సద్వినియోగం చేసుకోవాలని మంత్రి తెలిపారు. హైదరాబాద్లో వర్షపు నీటి తొలగింపుకు శాశ్వత పరిష్కారం కల్పించడం జరుగుతుందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు శాసనమండలి సభ్యులు లేవనెత్తిన అనేక అంశాలపై అంశాల వారీగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరించనున్నట్లు మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. వర్షాకాలం సందర్భంగా మొక్కలు నాటే వన మహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , ఏ ఐ ఎం ఐ ఎం శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, హెచ్ఎండిఏ కమిషనర్ అశోక్ రెడ్డి,హైడ్రా కమిషనర్ రంగనాథ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఏ ఐ ఎం ఐ ఎం శాసన మండలి సభ్యులు మిర్జా రహంత్ బెగ్, మీర్జా రియాజ్ ఉల్ హాసన్ ఎఫ్ఫెండీ, శాసన సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ జాఫర్ హుస్సేన్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బకాల, మజీద్ హుస్సేన్ కౌసర్ మొహియుద్దీన్, మీర్ జుల్ఫిజర్ అలీ, జాఫర్ హుస్సేన్ మొహమ్మద్ ముబిన్, టి ఆర్ ఎస్ ఎమ్మెల్యే కాకేరు వెంకటేష్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దండీ దయాకర్, అమీర్ ఆలీ ఖాన్ బలమురి వెంకట్ ఎమ్మెల్యే గణేష్, బి జే పి ఎమ్మెల్యే రాజాసింగ్, సంగీత నాటక అకాడమీ చైర్మెన్ అలేఖ్య పుంజర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటును బడిబాట ముగిసే వరకు వాయిదా వేయాలి

ప్రభుత్వం విద్యార్థుల నమోదు పెంచాలని జూన్ 6 నుండి బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. బడిబాట కార్యక్రమం అనేది బడిలో పిల్లల సంఖ్య పెంచడానికి ఉపాధ్యాయులు సమాజంలో తల్లిదండ్రులని కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో తమ యొక్క పిల్లలను చేర్పించమనీ ప్రచార జాతలు నిర్వహిస్తారు. ఐతే ఆ ప్రయత్నం పాఠశాలలకు సెలవులు ప్రారంభమైన నాటి నుండే వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఉత్తర్వుల కోసం చూడకుండానే అసక్తి, సమాజం పట్ల అంకితభావం కలిగిన ప్రగతిశీల భావాలు కలిగిన ఉపాధ్యాయ వర్గం ఎవరికి వారు బడి బాట నిర్వహిస్తూనే ఉన్నారు.

దీన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉద్యమంగా అందరు ఉపాధ్యాయులు విధిగా పాల్గొనాలని జూన్ 6 నుండి 19 వ తారీఖు వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర విద్యా శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. జూన్ 12 న పాఠశాలలు పునః ప్రారంభం అవుతవి. జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట విద్యా ఉద్యమంలో పిల్లలల నమోదు పెరుగుట కొరకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేయాలి. చేస్తారు. ఫలితంగా పిల్లల నమోదు పెరుగువచ్చు.

కానీ విద్యాశాఖ అధికారుల అనాలోచిత అసంబద్ధ నిర్ణయాలు చూస్తే వీళ్ళ మతిలేని తనం ఇట్టే అర్థం అవుతుంది. జూన్ 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించి ఎన్రోల్మెంట్(నమోదు) పెంచమని ఆదేశాలు ఒకవైపు ఇస్తారు. ఇంకో వైపు ఆ బడి బాట ఫలితాలు చూడకుండానే జూన్ 13 నాడే సర్దు బాటు చేసిన ఉపాధ్యాయులు అందరూ జాయిన్ కావాలి అని సర్దుబాటు ఉత్తర్వులు %=జ చీశీ 1267/ంవతీ% -111-1/2024 తేది 28- 05 - 2025 ఇస్తారు. ఒక వైపు పిల్లల ఎన్రోల్మెంట్ పెంచమంటారు. పిల్లల ఎన్రోల్మెంట్ పెరుగుతుంటే సర్దుబాటు పేరుమీద టీచర్లను వేరే స్కూళ్లకు పంపడం ఏమిటి? ఇది విద్యాశాఖ అధికారుల అనాలోచిత చర్య కాదా! సర్దుబాటు పేరుమీద ఒక పాఠశాలలో పిల్లలు తక్కువ ఉన్నారని వేరే పాఠశాలకు పంపుతరు. ఇదే తక్కువున్న పాఠశాలలో బడిబాట కృషి ఫలితంగా పిల్లలు పెరుగుతారు. అప్పుడు పరిస్థితి ఏమిటీ? అందుకని పెరిగిన లేదా తరిగిన పిల్లల సంఖ్యకు అణుగుణంగా జులై లేదా ఆగస్ట లో ఈ సర్దుబాటు అనేది ఆలోచించండి.

బడిబాట పూర్తి అయిన తర్వాత జులై లేదా ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో చేయాలిసిన టీచర్స్ సర్దుబాటు జూన్ 13 వరకే చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం ప్రభుత్వ పాఠశాలలను భ్రష్ట పట్టించడం కొరకేనా అనే అనుమానం కలుగుతుంది. సర్దుబాటు పూర్తి అయిన తరువాత పెరిగిన విద్యార్థులకు అణుగుణంగా ఉపాధ్యాయులు ఉండాలి కదా. కాబట్టి ఇప్పుడు తలపెట్టిన ఉపాధ్యాయుల సర్దుబాటు అనేది వాయిదా వేసి బడిబాట అనంతరం పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అణుగుణంగా జూన్ లేదా ఆగష్ట మాసంలో మాత్రమే చేయాలని కోరుతున్నాము.

అదేవిధంగా విద్యాసంవత్సరం మధ్యలో ఏ ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేసిన ఆ ఉపాధ్యాయులను పాఠశాలల చివరి పనిదినం వరకు అనగా ఏప్రిల్ 23 వరకు కొనసాగించాలి. లేనిచి ఆ పోస్టు ఖాళీగా ఉండడం వలన ఉపాధ్యాయులు లేక పిల్లలు విద్యాపరంగా నష్టపోతారు. కాబట్టి ఉద్యోగ విరమణ చేసే ఉపాధ్యాయుల సేవలు పాఠశాలల చివరి పనిదినం వరకు ఉపయోగించుకోవాలని కోరుతున్నాము. ఈ విధానం గతంలో కూడా ఉండి ఉన్నది.



**ఇంజమూరి రఘునందన్,**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్)

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు




విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ సెంటర్ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ్సార తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.

పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది,ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.



## సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*- మందమరి సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్*



టి.సునీల్ కుమార్, కేకే-5 కోల్ కట్టర్



Y. వెంకటరమణ, అడిషనల్ జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం) జి.ఎం ఆఫీస్.

వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 31 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని మందమర్రి ఏరియా లో వై.వెంకటరమణ (అడిషనల్ జనరల్ మేనేజర్ E&M), జి.ఎం ఆఫీస్ ఉత్తమ అధికారిగా ఎంపిక చేయబడ్డారు, వీరు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం తో సెంట్రల్ ఫంక్షన్ ప్రకాశం స్టేడియం కొత్తగూడెంలో సన్మానం తో పాటు ప్రశంసా పత్రం తీసుకోనున్నారు. అదేవిధంగా ఉత్తమ ఉద్యోగులుగా టి.సునీల్ కుమార్ (కోల్ కట్టర్) కేకే-5, గని నుండి ఎంపిక చేయడం జరిగింది. వీరికి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ మందమర్రిలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జి.ఎం జి.దేవేందర్ చే సన్మానం, ప్రశంసా పత్రం అందజేయనున్నారు.

## రాయికింది శ్రీకాంత్ గౌడ్, కాసాని భవానిల నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న బీసీ నేత లింగంగౌడ్



**దామరచర్ల వెలుతురు మే 31:**

నల్గొండ జిల్లా దామరచర్ల మండలం తాళ్ళ వీరప్పగూడెంకు చెందిన రాయికింది సైదులు,పద్మల కుమారుడు శ్రీకాంత్ గౌడ్ కాసాని గోపయ్య, వరలక్ష్మిల కుమార్తె భవానీల నిశ్చితార్థ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ హాజరై కాబోయే నూతన దంపతులను ఆశీర్వదించారు. వినయ్ కుమార్ నరేష్ శశాంక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు

- **రామన్నపేట గ్రామ పంచాయితీ అవరణలో కార్యక్రమం ఏర్పాటు**
- **ముఖ్య అతిథులుగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ , సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత**



**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 31**

యాదాద్రి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అదేశలనుసారం మండల న్యాయ సేవాదికార సంస్థ, న్యాయ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రము గ్రామ పంచాయితీ ఆవరణలో " పొగాకు వ్యతిరేక దినోత్సవం" ( నో టూబాకో డే) సంధర్భంగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ రామన్నపేట , సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగటం వలన ఇతరుల ప్రాణాలకు హాని కలిగిస్తుంది. అలాగే గుట్కా హుక్కా, సిగార్ పాన్ మసాలా వంటి మాదకద్రవ్యాల వల్ల క్యాన్సర్ కు దారితీస్తుంది. కావున భూమ్మీద ఉన్న అన్ని జీవరాశుల్లో మనిషి అత్యంత తెలివైన జీవి కాబట్టి విజ్ఞత, విచక్షణ, సంస్కారంతో ఆలోచించి పొగాకు వాడటం వలన క్యాన్సర్ కు దారితీస్తుంది. అని సమాజంలో ప్రతి పౌరుడు ఇతరులకు అవగాహన కల్పించాలని, అన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులతో భవిష్యత్లో పొగాకు, గుట్కా, హుక్కా, సిగరేట్ వంటి నికోటిన్ పదార్థాల జోలికి వెళ్లనని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది, గవర్నమెంట్ అనిస్తీసియా డాక్టర్ దేవేందర్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు మజీద్, మరియు లాయర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఇతర సిబ్బంది, మండల లీగల్ సర్వీస్ అథారిటీ "రామన్నపేట ప్యారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షల నిర్వహణలో చంద్రబాబు,లోకేష్ పెయిల్

పట్టిపోయిందని పేర్కొన్నారు. మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయని అన్నారు. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్నారని తీవ్రంగా విమర్శించారు.. మీరు మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోందని స్పష్టం చేశారు. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించలేక పోయారని దుయ్యబట్టారు.. మీరు ఘోరంగా విఫలమై విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారని మండిపడ్డారు. ప్రతి స్టూడెంట్ కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తం చేసే పరిస్థితిని తీసుకు వచ్చారని.. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ లో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పోస్ట్ చేశారు.. 'చంద్రబాబు గారూ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అసలు పరీక్షల నిర్వహణ సమయంలోనే మీ బేలతనం బయటపడింది. ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయి. అయినాసరే తప్పులను సరిదిద్దుకోకపోవడం మీ అసమర్థతకు నిదర్శనం కాదా? రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచస్థాయిలో పోటీ-ని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడు-నేడు, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా బోధన ఇలా ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు. పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడిలోనూ విఫలమవుతున్నారు. మీరు చేసిన తప్పుల వల్ల విద్యార్థులు బలైపోవడానికి వీల్లేదు. ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయండి. తుది ఫలితాలు వచ్చేంతవరకూ -టె-న్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు- నిలిపివేయండి. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్తో మొదలు అందరిపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నానని జగన్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి దేశ పరువు, రాష్ట్ర పరువు అనే భావన ఉండదు

- **ఎప్పుడు బజార్లో పెట్టడమే ఆ పార్టీ నైజం...**
- **బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు..**



**హైదరాబాద్ వెలుతురు మే 31:**

కాంగ్రెస్ పార్టీకి దేశ పరువు రాష్ట్ర పరువు అనే భావన ఉండదని అనిపిస్తుందని, ఎప్పుడు కూడా బజార్లో పెట్టే ధోరనే వారిదని , ఆ పార్టీ నైజం లాంటిదని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఘాటుగా విమర్శించారు.బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో శనివారం రోజున నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మట్లాడుతూ.. కాంగ్రెస్ అధినాయకత్వం నుంచి మొదలుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయివరకు.. ప్రత్యేకంగా రేవంత్ రెడ్డి వరకు.. ఒకే విధమైన దారుణ ధోరణి కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి ఈ మధ్య కాలంలో సంభవించిన అతి పెద్ద విపత్తు ఏదైనా ఉందంటే, అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. "ఇందిరమ్మ రాజ్యం" పేరుతో ఊరూరూ తిరిగిన రేవంత్ రెడ్డి, ఓటు వేసిన ప్రజలందరినీ ఎగతాళి చేశారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అభయహస్తం ఇవ్వలేదు.. భస్మాసుర హస్తం ఇచ్చాడు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు లేదు. రైతు రుణమాఫీ ఎటు పోయిందో తెలీదు, రైతు భరోసా ఎప్పుడు ఇస్తారో తెలియదు. యాసంగి సాగు మిగిలిపోయింది, వానాకాలం వచ్చేసింది. గ్రామాల్లో వడ్లు కొనే నాధుడు లేకుండా పోయాడు. రాష్ట్రంలో అభివృద్ధి లేదు, సంక్షేమం లేదు, పరిపాలన లేదు. ఉన్నవి పిల్లచేష్టలు, పిచ్చి మాటలు మాత్రమే. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిని తిడితే, తాను గొప్ప నాయకుడిని అన్నట్టు రేవంత్ అపోహలో పడ్డాడు. ఓ రకంగా చూస్తే రేవంత్ రెడ్డి... రాహుల్ గాంధీ అపాయింట్మెంట్ కోసం, మోదీ గారిని విమర్శిస్తున్నాడనిపిస్తున్నది. రాహుల్ అపాయింట్మెంట్ రాకపోతే వచ్చే నిరాశ, ఫ్రస్టేషన్ను మోదీ గారి మీద, తెలంగాణ ప్రజల మీద చూపిస్తూ చౌకబారు విమర్శలు చేస్తున్నాడు. నరేంద్ర మోదీ గారిపై విమర్శలు చేస్తే, భారత్ రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయంటూ అసత్య ప్రచారాలు చేస్తే అపాయింట్మెంట్ దొరుకుతుందని అనుకుంటున్నాడు. రేవంత్ రెడ్డి గారి ముఖం చూస్తే అపరిచితుడు కనిపిస్తున్నాడు. ఆ నటన రేపు మరింత ముదిరే అవకాశముంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత ఆర్మీ మిస్సైళ్లతో చేసిన దాడుల వల్ల పాకిస్థాన్ కు నష్టం జరిగిందని, పాక్ లో ఎయిర్ బేస్లు ధ్వంసమయ్యాయని స్వయంగా పాకిస్తాన్ ప్రధాని చెబుతున్నాడు. పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ కూడా ఆ విసయాన్ని అంగీకరించారు. కాని కాంగ్రెస్ నేతలకు మాత్రం అది అర్థం కావడం లేదు. రాహుల్ గాంధీ మాట్లాడుతున్న తీరు, మాటలు చూస్తుంటే.. అసలు రాహుల్ గాంధీ గారు 54 ఏళ్ల యువకుడా.. లేక బాలుడా అర్థం కావడం లేదు. ఆయన శిష్యుడు అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిచ్చి ఆరోపణలు, అసత్య ప్రచారాలతో తెలంగాణ పరువును బజారుకి తీసుకెళ్తున్నారు. పాక్పై భారతదేశ అద్భుత విజయాన్ని ప్రపంచం గుర్తించింది, కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం గుడ్డిగా వ్యవహరిస్తోంది. పుల్వామా అనంతరం జరిగిన బాలాకోట్ దాడిలో భారత సైన్యం చూపిన ప్రావీణ్యాన్ని, దాని ప్రభావాన్ని ప్రపంచమంతా గుర్తించింది. పాకిస్తాన్ ప్రధాని, ఆ దేశ ఆర్మీ చీఫ్ కూడా భారత దాడులతో తాము నష్టపోయామని స్వయంగా ప్రకటించారు. కానీ కాంగ్రెస్ నేతలకు మాత్రం ఇది అర్థం కాదు. ఎందుకంటే వాళ్లకు దేశ భద్రత కంటే రాజకీయ నాటకం ముఖ్యం. రాష్ట్రంలో పరిపాలన లేదు, హామీలన్నీ అబద్ధమే.. రైతు రుణమాఫీ ఎటుపోయిందో తెలీదు. రైతు భరోసా ఎప్పుడు వస్తుందో అర్థం కాదు. ప్రతి హామీ అబద్ధంగా మిగిలిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పరిపాలనను ఆటవికంగా మార్చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ గారిని విమర్శిస్తే, రాహుల్ గాంధీ మెప్పుతొస్తుందని భావించే స్థాయికి దిగజారిపోయారు. దేశాన్ని విమర్శించడం ద్వారా, భారత్ను అవమానపరచే జైహింద్ యాత్రలు చేస్తూ, తాను పెద్ద నాయకుడినని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాఫెల్ విమానాలపై దుష్ప్రచారం చేస్తూ, భారత సైన్యాన్ని కించపరిచే మాటలు మాట్లాడే వ్యక్తులు మన దేశ నాయకులైతే, ఇది మన దురదృష్టం కాక మరేమిటి? ఒకవైపు దేశం భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన సమయంలో.. మరోవైపు తెలంగాణలో చౌమహల్లా ప్యాలెస్లో ు మిస్ వరల్డ్ పోటీలు ఏర్పాటు చేశారు. పదవిలో ఉన్న యువనాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు అసభ్యంగా ప్రవర్తించారని, మిస్ ఇంగ్లాండ్ స్వయంగా ఆ కార్యక్రమం నుంచి వైదొలిగినట్టు ప్రకటించడంతో, రాష్ట్ర పరువు దేశవ్యాప్తంగా దిగజారిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియమించిన మహిళా ఐపీఎస్ అధికారులతో కూడిన కమిటీ అందించిన నివేదికను బయట పెట్టకుండా దాచడం ఎందుకు? ఆ కమిటీ నిజాన్ని వెల్లడించినా, ముఖ్యమంత్రి దాన్ని బయట పెట్టకపోవడం దేనిని సూచిస్తోంది? మీ అనుచరులే మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా అసభ్యంగా ప్రవర్తించారని కమిటీ చెబుతున్నా, ఆ పేర్లు ఏంటో రహస్యంగా ఉంచడమేంటి? మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్న 109 మంది కంటెస్టెంట్లు కూడా అసహనాన్ని వ్యక్తం చేశారని పత్రికల ద్వారా తెలుస్తోంది. కమిటీ నివేదికను వెంటనే బయటపెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అసభ్యంగా ప్రవర్తించిన ఇద్దరు యువనాయకులు 40 ఏళ్ల లోపు వారు, కాంగ్రెస్కు చెందినవారే అన్న విషయం పత్రికల ద్వారా స్పష్టమవుతోంది. తెలంగాణ ప్రజల తరపున మేము ఈ ప్రశ్నలు అడుగుతున్నాం.. రాష్ట్ర పరువు తీసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈరోజు రేవంత్ రెడ్డి గారు ఓటుకు నోటు కేసులో రూ. 50 లక్షలతో పట్టుబడిన రోజు. ఆయన రాజకీయ గతాన్ని ప్రజలు మరచిపోలేరు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా రెవంత్ గారు అబద్ధాల రాజకీయాలు, కక్షసాధింపు వైఖరిని కొనసాగిస్తుండటం దురదృష్టకరం. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాత్రి కలలు చూసి, తెల్లవారితే వాస్తవాలుగా చెబుతుంటే.. ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరు. ఆధారాల్లేని, అసత్య ప్రకటనలు చేసి తన ఉనికిని రక్షించుకోవడమే ఆయన లక్ష్యమైపోయింది. బీఆర్ఎస్, బిజెపి కలుస్తున్నాయంటూ ఆయా నాయకుల పేర్లు చెబుతూ, కలలు నిజమని ప్రచారం చేయడంలో లాజిక్ లేదు, ఆధారాలు లేవు. "అందాల పోటీలు" పేరుతో రాష్ట్ర పరువు దిగజారేలా ప్రోత్సహించినట్లుగా పత్రికలలో వచ్చిన విషయాలపై స్పందించకుండా ఉండటం సీఎం బాధ్యతారాహిత్యమే. కలలను వాస్తవాలుగా ప్రచారం చేయడం, తెలంగాణ ప్రజలలో నమ్మకాన్ని కోల్పోయే స్థితికి కాంగ్రెస్ నాయకత్వం చేరింది. ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయంటే.. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ కమిటీపై కేంద్ర కాంగ్రెస్ పార్టీకి విశ్వాసం పూర్తిగా పోయింది. మాకున్న ఆఫ్ ది రికార్డ్ సమాచారం ప్రకారం కాంగ్రెస్ పార్టీ తాము చేసిన సర్వేలోనే తెలంగాణలో 25 శాతం కిందకు పడిపోయింది. మరోవైపు, ప్రజలు, సర్వేలు చెబుతున్నట్లుగా భారతీయ జనతా పార్టీకి గణనీయంగా 7 నుంచి 12 శాతం వరకు ఓటు శాతం పెరిగింది. ఈ పరిస్థితిలో కాంగ్రెస్ నేతలకు ఆ పార్టీ అధిష్టానం చురకలు అంటించడంతో ఏం మాట్లాడాలో తెలియక, రెవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ తో ప్రధాని నరంద్ర మోదీ గారి గురించి, బిజెపి నాయకుల గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు.

## పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు- తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రానికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ-కై-క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ-న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు- పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు- చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు- తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు- చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు-కునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్లో అందుబాటులోకి వస్తాయన్నారు. కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటు-న్నారని మండిపడ్డారు. టీ-టీ-డీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. -టె-క్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు.

## కరీంనగర్ నుండి వచ్చే మురికినీరుతో బొమ్మకల్ పంట పొలాలకు, భూగర్భ జలాలకు తీవ్ర నష్టం కలుగుతుంది.


- **మురికి నీరును మళ్ళించడానికి చర్యలు తీసుకోండి, డ్రైనేజీ సిస్టం, సిసి రోడ్డు ఏర్పాటు చేయండి ...**
- **కేంద్ర మంత్రి బండి సంజయ్, మున్సిపల్ కమిషనర్ ను కలిసి గోడును విన్నవించిన బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ...**

**కరీంనగర్ వెలుతురు మే 31:**

కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు మానేరు వాగులోకి మళ్ళించడంతో తీవ్రసమస్యలుతలెత్తుతున్నాయని, ముఖ్యంగా వాగు సమీపాన ఉన్న బొమ్మకల్ ప్రాంత రైతులు పంట నష్టపోయే పరిస్థితులు తలెత్తయని , భూగర్భ జలాలు కలుషిత మవుతున్నాయని బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపిటిసి దాడి సుధాకర్ శనివారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ , కరీంనగర్ మున్సిపల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కరీంనగర్ పట్టణంలోని అనేక ప్రాంతాలలోని మురికి నీరు పూర్తిగా మానేరు వాగులోకి వస్తుందని , దీంతో మురికి నీరంతా వాగులోనే నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు . వాగు సమీపాన పంట పొలాలు కలిగిన రైతులు కుంటలుగా మారిన మురుగునీరు మీదుగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలోని మురికినీరు వాగులోకి ఇంకిపోవడంతో పంట పొలాల బావులు, బోర్ల నుండి వచ్చే నీరు కూడా కలుషితమై దుర్గంధంతో వస్తున్నాయని, దీంతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మకల్ ప్రాంతం భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని , దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణం నుండి వాగులోకి వస్తున్న మురికి నీరును మళ్ళించడానికి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను బొమ్మకల్ ప్రాంత ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.



## అమూల్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొన్న బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు మే 31:**

మిర్యాలగూడ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా అమూల్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ వైద్యాన్నీ ఆర్థిక కోణంలో కాకుండా సేవ దృక్పథంతో చూడాలని అన్నారు.లింగంగౌడ్ మాట్లాడుతూ వైద్య వృత్తి దైవంతో సమానమని వైద్య వృత్తి అనేది ప్రజల ఆరోగ్య సంరక్షణకు సహాయపడే ఒక ముఖ్యమైన వృత్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, ఇలియాస్, సాజిద్ ఖాన్, మదార్, డా. షేక్ అన్వర్ హాస్పిటల్ డైరెక్టర్ పద్మావతి గురుమూర్తి పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

- **ఏడు మరణాలు నమోదు**

**న్యూఢిల్లీ,మే 31( వెలుతురు):**

దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహారాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే..ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# నిరుపేదల కోసం “మహా ప్రస్థానం”

- మంత్రి సీతక్క





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 31**

మంచిర్యాల పట్టణంలో నిర్మించిన మహాప్రస్థానం (వైకుంఠధామం) నిరుపేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల మహాప్రస్థానం ను మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, శాసనమండలి సభ్యులు దండే విఠల్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మంచిర్యాల పట్టణంలో నిర్మించిన మహాప్రస్థానం రాష్ట్రంలోనే అత్యున్నతంగా ఉందని, ప్రజల కొరకు నిర్మించిన మహాప్రస్థానంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో 26 వేల 164 మంది రైతుల ఖాతాలలో 282 కోట్ల రూపాయల జమ

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**వెలుతురు మంచిర్యాల ప్రతినిధి మే 31**

మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 26 వేల 164 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 83 వేల 977 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 282 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 264 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 21 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు ప్రవేశ దరఖాస్తులు చేసుకోవాలి

**మందమర్రి సింగరేణి పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 31**

మంథని లోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (JNTU H) లో ప్రవేశానికి సింగరేణి ఉద్యోగుల పిల్లలు దరఖాస్తు చేసుకోవాలని మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మైనింగ్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, (AI & machine learning), ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ బ్రాంచ్ లలో మూడు చొప్పున మొత్తం 36 సూపర్ న్యూమరి సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో ఎగ్జిక్యూటివ్ పిల్లలకు 18 సీట్లు, సింగరేణి ఉద్యోగుల పిల్లలకు 18 సీట్లు కేటాయిస్తారని తెలిపారు, విద్యార్థులు 2025-26 విద్యా సంవత్సరంలో తెలంగాణ ఏఈఏపి సెట్ లో అర్హత సాధించి ఉండాలని, నిర్ణీత నమూనాలలో దరఖాస్తును అన్ని సర్టిఫికెట్లతో జత చేసి జూన్ నెల 14వ తేదీలోగా జి.ఎం(హెచ్ ఆర్ డి) లో సమర్పించాలని సూచించారు, కౌన్సిలింగ్లో ఎంపికైన విద్యార్థులు నిర్ణీత ఫీజును జేఎన్టీయూహెచ్, యూనివర్సిటీ ఆఫ్ కాలేజ్ ఇంజనీరింగ్, మంత్రి నీ పేరిట బ్యాంకులో చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని సింగరేణి ఉద్యోగులు సద్వినియోగపర్చుకోగలరని వారు సూచించారు.

# టిప్పర్ ఢీకొని యువకుడు మృతి

**హైదరాబాద్,మే31( వెలుతురు):**

గచ్చిబౌలిలో రోడ్డు ప్రమాదం జరిగింది.ఓ టిప్పర్ అదుపుతప్పి బైక్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళ్తున్న యువకుడు మరణించగా.. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని టిప్పర్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో మృతి చెందిన యువకుడిని దుర్గ కిరణ్ (25)గా పోలీసులు గుర్తించారు. టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం పై ఆరోపణలు ఖండించిన ఆలయ కమిటీ

**శంకర్‌పల్లి వెలుతురు మే31**

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం పై చేసిన ఆరోపణలు ఆలయ కమిటీ సభ్యులు ఖండించారు. ఈ సందర్భంగా వారు ఆలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ మే 28వ తేదీన పద్మా క్రాంతి దినపత్రికలో బుచ్చన్న విలేఖరి ప్రచురించిన చెంబెడు నీళ్లు 50 రూపాయలు, శణార్తి తెలంగాణ దినపత్రికలో ప్రవీణ్ విలేకరి ప్రచురించిన మహిళా భక్తులపై పూజారి దురుసుతనం వార్తలు నిజాలు కావని, వారికి అబద్ధాలు చెప్పి వార్తలు రాయించారని మా దృష్టికి వచ్చిందని తెలిపారు. స్వామివారి అభిషేకానికి రూ. 201 భక్తుల వద్ద తీసుకొని రసీదు ఇస్తామని, ప్రతినెల పౌర్ణమి, ప్రతి సోమవారం, పండగల పర్వదినాలలో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చినప్పుడు అభిషేకాలను రద్దుచేసి, రూ. 50 భక్తుల వద్ద తీసుకొని రసీదు ఇచ్చి, చెంబు నీళ్లను ఇస్తామని తెలియజేశారు. అంతేకాకుండా ఆలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ కొరకు గుడి దగ్గరలో ఎకరా భూమిని లీజుకు తీసుకున్నామని, ఆ భూమికి అద్దెను చెల్లిస్తున్నామని, ప్రతి వాహనానికి పార్కింగ్ రుసుము రూ. 20 రసీదు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం 2025 ఫిబ్రవరి 5వ తేదీన



పీఠాధిపతి మరకత ఆలయానికి వస్తే ఫోటోను ఎడిట్, మార్ఫింగ్ చేసి పత్రికలలో సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నారు. ఒక ఆలయానికి నామకరణం చేయాలన్న శాస్త్ర ప్రకారం ఏ పేరును నిర్ణయించాలో అధికారం పీఠాధిపతులకు వేద పండితులకు శాస్త్రాలు చదివిన శాస్త్ర పండితులకు మాత్రమే అర్హత ఉంటుంది నామకరణం శ్రీకారం చేసినాడని చెప్పుకోవడం దినపత్రికలలో ప్రచురించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలయానికి నామకరణం చేయాలంటే శాస్త్రాలు, వేదాలు, పంచాంగ పరిజ్ఞానం తెలిసి, చదివి ఉండాలి. మరి ఎక్కడ వేదాలు చదివారో ఆలయ కమిటీ సభ్యులకు సమాజానికి తెలుపాలని కోరారు పురాతన ఆలయానికి నామకరణం చేయాలంటే ఆగమశాస్త్రాలు తెలిసి ఉండాలి. ఆగమ శాస్త్రాలు తెలుసా అని ప్రశ్నించారు? మేము దేనికైనా రెడీగా ఉన్నాము. ఆలయాన్ని అభివృద్ధి చేశాను అని గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆలయం ఆవరణలో రిటైర్డ్ పోలీసు అధికారి సుంకర సత్యనారాయణ షెడ్డును నిర్మించారు. షెడ్డును నేనే వేయించానని బయట ప్రచారం చేసుకుంటున్నాడు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త కమిటీ ఏర్పాటు అవుతుంది. ప్రస్తుతం నాలుగవ కమిటీ ఉన్నది. 2013 నుండి దయాకర రాజు ఆలయంలో సభ్యుడిగా ఉన్నాడు. అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజును ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఆలయం తరపున ప్రచారానికి మాత్రమే నియమించామని తెలిపారు. మొదట దయాకర రాజును ఆలయ జిల్లా చైర్మన్ గా, రాష్ట్ర చైర్మన్ గా, జాతీయ చైర్మన్ గా నియమించి ప్రచారం చేయించామని, విదేశాలలో మరకత శివాలయం ప్రాముఖ్యతను వివరించడానికి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర రాజును నియమించామని వారు పేర్కొన్నారు. దయాకర్ రాజు నిజాయితీ నిబద్ధలతో కూడిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆలయం అన్ని వైపులా సీసీ కెమెరాలు పెట్టించామని, ఈనెల అమావాస్య రోజున ఆలయానికి వచ్చిన భక్తులను ఎవ్వర్నీ కూడా ఇబ్బందులకు గురి చేయలేదని, కించపరిచలేదని దినపత్రికల్లో వచ్చిన వార్తలన్నీ పచ్చి అబద్ధాలని ఆరోపించారు. వాస్తవాలు, నిజా నిజాలు తెలుసుకొని విలేకరులు వార్తలు రాయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు

***రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)***






**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 31**

ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఫలాలు అర్హత గల ప్రతి ఒక్కరికి అందేలా అధికార యంత్రాంగం సమిష్టిగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, రాజర్షి షా, అభిలాష అభినవ్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, శాసనమండలి సభ్యులు మల్క కొమురయ్య, దండే విఠల్, మంచిర్యాల, బెల్లంపల్లి, ముథోల్ నియోజకవర్గాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వినోద్, రామారావు పటేల్, జి.సి.సి.



చైర్మన్ కొట్నాక తిరుపతి లతో కలిసి ఉమ్మడి జిల్లా అదనపు కలెక్టర్లు, రెవెన్యూ, వ్యవసాయ, గృహ నిర్మాణ శాఖల అధికారులతో భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, యాసంగి వరి ధాన్యం సేకరణ, ఖరీఫ్ సాగు సన్నద్ధం అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. యాసంగి వరి ధాన్యం సేకరణ కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వరి ధాన్యం సేకరించడం జరుగుతుందని, ధాన్యం సేకరణ ప్రక్రియ చివరి దశకు చేరుతుందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూభారతి నూతన ఆర్.ఓ. ఆర్. చట్టం - 2025లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత సమస్యలను జూన్ 2వ తేదీలోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో జిల్లాకు ఒక మండలం చొప్పున ఎంపిక చేసి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ధరణి స్థానంలో తీసుకువచ్చిన భూ భారతి చట్టం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూములను స్వేచ్ఛగా సాగు చేసుకునేలా ఎలాంటి వివాదాలు లేకుండా భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. అత్యంత పేదవారికి జాబితాలో చోటు కల్పించడం జరుగుతుందని, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి.వి.టి.జి.లు, ఇతర ఆదివాసీలకు 5 వేల ఇందిరమ్మ ఇండ్లు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఖరీఫ్- 2025 సాగుకు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, నైరుతి రుతుపవనాలు వస్తున్నందున విత్తనాలు, ఎరువులు అవసరమైన మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధిక ధరలకు విక్రయిస్తూ, కృత్రిమ కొరత సృష్టించే వారిపై, నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రకృతి వైపరీత్య నియంత్రణ కమిటీలను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, నీటిపారుదల, వైద్య-ఆరోగ్య, వ్యవసాయ శాఖలు, సంబంధిత శాఖలతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని చేపట్టిన కార్యక్రమాలపై కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. జూన్ 12 న విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న దృష్ట్యా పాఠశాలలు, వసతిగృహాలు సిద్ధం చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి కౌమార దశ పిల్లల కొరకు పౌష్టికాహారం కొరకు చిక్కీలను ఇవ్వడం జరుగుతుందని, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెన్ఫిట్స్, వేసవి సెలవులు ఇవ్వడం జరుగుతుందని, జీతాల పెంపుదల అంశంపై ప్రభుత్వం ఆలోచిస్తుందని, 35 వేల 700 అంగన్వాడీ కేంద్రాలను ప్రి-ప్రైమరీ పాఠశాలలుగా మార్చడం జరిగిందని, 50 రకాల ఆట వస్తువులు అందించడం జరిగిందని, టీచర్లు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించి దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఏప్రిల్ 14వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025లో భాగంగా పైలెట్ మండలంగా జిల్లాలోని భీమారం మండలం ఎంపిక చేయడం జరిగిందని, ఈ క్రమంలో భీమారం మండలంలోని 12 గ్రామపంచాయతీలలో 28 మంది సిబ్బందితో 4 బృందాలను నియమించి భూసమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఒక ప్రత్యేక సర్వే బృందంతో రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2 వేల 148 దరఖాస్తులు రాగా 1 వేయి 10 సాదాబైనామాపై అందాయని, న్యాయస్థానంలో కేసులు కొనసాగుతున్నందున తీర్పు అనంతరం పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. మిగిలిన 1 వేయి 138 దరఖాస్తులలో 741 ఇప్పటి వరకు పరిష్కరించడం జరిగిందని, మిగిలిన వాటిని జూన్ 5వ తేదీ లోగా పరిష్కరిస్తామని తెలిపారు. మిగిలిన మండలాలలో జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు మండలానికి 2 బృందాల చొప్పున ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో 2 వేల ఇండ్లు మంజూరు కాగా 991 ఇండ్లు గ్రౌండ్ ప్రక్రియ పూర్తయ్యాయని, నిర్మాణ దశను బట్టి బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం ఈ సమయానికి 1 లక్షా 35 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు చేయగా ఈసారి 1 లక్షా 77 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. గతంలో పోల్చితే ఈసారి 1.5 / 2 రెట్లు అధికంగా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరిలో ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లాలో నకిలీ / నిషేధిత విత్తనాలు, ఎరువుల రవాణా, విక్రయంపై చర్యలు చేపట్టామని, ఇప్పటి వరకు 34 మందిని అరెస్టు కాగా 871 కిలోల నకిలీ / నిషేధిత విత్తనాలను స్వాధీనపర్చుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా సరిహద్దులో అంతర్గత చెకోపోస్టులను ఏర్పాటు చేసి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కిశోర బాలికల కొరకు ఇందిరమ్మ అమృతం పథకం క్రింద పల్లీలు, చిరుధాన్యాలతో తయారుచేసిన చిక్కీల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, పంచాయతీరాజ్, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, వ్యవసాయ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య

**రామన్నపేట వెలుతురు న్యూస్ మే 31**

జూన్ 9,10,11న యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు.స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి శిక్షణా తరగతుల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడుతూ నిత్యం ప్రజాసమస్యలపై పోరాడుతూ సిపిఎం ముందుకు పోతున్న జిల్లా, మండల స్థాయి నాయకులలో మరింత సైద్ధాంతిక శక్తిని పెంచేందుకు, సమస్యలు అద్యయనం చేసేందుకు రాజకీయ శిక్షణా తరగతులు, ఉపయోగపడనున్నా యాన్నారు. ప్రభుత్వం అవలంబించే సంక్షేమ పథకాల్లో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రాజీవ్ యువవికాసం అందజేయాలని అన్నారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పేదలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన,నిర్వహిస్తామ్మన్నారు. ఈ కార్యక్రమలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్,కందుల హనుమంతు, మండల నాయకులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగె సోములు, నాగటి ఉపేందర్,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, నాయకులు శాంగొండ వెంకటేశ్వర్లు,బండ జగన్మోహన్ రెడ్డి, బోయిని రామచంద్రం,నాగటి లక్ష్మణ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఉద్యోగులకు నవంబర్ నెలలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలి

- మందమర్రి సింగరేణి పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి మే 31**

సీఎంపీఎఫ్ ద్వారా పెన్షన్ పొందుతున్న రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ విధిగా సీఎంపీఎఫ్ వారికి అందజేయాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సకాలంలో జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేయని సంధర్భంలో రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ జనవరి నెల నుండి నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం విదిగా జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేయడం పరిపాటిగా పాటించాలని సూచించిన ఆయన సీఎంపీఎఫ్ వారు పెన్షనపంపిణీ బాధ్యత ఎస్బీఐ దన్బాద్ వారికి అప్పగించినట్లు తెలిపారు. 2023 సంవత్సరం నుండి దేశ వాప్తంగా సీఎంపీఎఫ్ పెన్షన్ పంపిణీ ఎస్బీఐ చేపట్టగా ఇటీవల చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు జీవన్ ప్రమాన్ సర్టిఫికెట్ అందజేకపోవడం, సరైన సమాచారం లేకుండా ఇవ్వడం మూలంగా చాలా మంది పెన్షన్ పొందలేకపోతున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రతి రిటైర్డ్ ఉద్యోగి నవంబర్ నెలలో తమకు సంబందించిన జీవన్ ప్రమాన్ సర్టిఫికేట్ మీ సేవా సెంటర్లో ఆన్లైన్ చేసి సంబంధిత ఎస్బీఐ బ్యాంకు వారికి లేదా సీఎంపీఎఫ్ వారికి అందజేయాల్సివుంటుందని తెలిపారు.

# రచయిత మురళీమోహన్ రాజుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం....





**వెలుతురు, హైదరాబాద్ మే 31 :**
ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమి ఆధ్వర్యంలో ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ శనివారం తమిళ నాడు రాష్ట్రంలోని హెూసూరు ఫార్చ్యూన్ హెూటల్ నందు వివిధ రంగాలలో ప్రతిభ కనపరిచి న ప్రముఖులకు గౌరవ డాక్టరేట్ ప్ర దానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలల్లో సాహిత్య, సాంస్కృతిక, సేవా కా ర్యక్రమాలు నిర్వహిస్తున్న నగరానికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియే షన్ అధ్యక్షులు, సామాజికవేత్త, ప్రముఖ రచయిత మురళీ మోహన్ రాజుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసి గౌరవించారు. ఈ సం దర్భం గా ఆయన మాట్లాడుతూ గత 18 సంవ త్సరాలుగా చేస్తున్న సాహిత్య సేవల్ని గుర్తిస్తూ సాహిత్య రంగంలో గౌరవ డాక్టరేట్ అందజే యడం ఎంతో సంతోషాన్ని కలిగిం చిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో విశ్రాంత అసిస్టెంట్ జడ్జి డాక్టర్ జె.హరిదాస్, కరాటే వరల్డ్ రికార్డు హెూల్డర్ డాక్టర్ కరాటే శ్రీనా థ్, విశ్రాంత అసిస్టెంట్ కమీషన ర్ డాక్టర్ లయన్ ఎస్.బి.. చబ్బి, వి శ్రాంత డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పో లీస్ బి.ఎస్. అంగడి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం

- డాక్టర్. వెంకటి డిఎంహెచ్ఓ హైదరాబాద్





**హైదరాబాద్ వెలుతురు మే 31:**
సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం డాక్టర్. వెంకటి డిఎంహెచ్ఓ హైదరాబాద్

1 .ప్రభుత్వ , మరియు ప్రైవేట్ ఆస్పత్రుల ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సమాచారం సేకరించబడుతుంది
2. అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHC), బస్తీ దవాఖాన లు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో డయాగ్నోస్టిక్ సేవలు అన్ని లభ్యమవుతున్నాయి
3. ప్రతిరోజు ఇంటింటి వ్యాధుల సర్వే నిర్వహించబడుతుంది
4. జూను నెలను యాంటీ మలేరియా నెలగా నిర్వహిస్తున్నాము
5. జూలై నెలను యాంటీ డెంగ్యూ నేలగా నిర్వహిస్తున్నాము,
6.దోమల సాంద్రత సర్వే నిర్వహించబడుతుంది,
7. హైదరాబాదులో ఆన్ని ప్రాంతాలు మరియు అధిక ప్రమాద స్థాయిలో ఉన్న ప్రాంతాల్లో లార్వా నిరోధక చర్యలు చేపడుతున్నాము.
8 ప్రతి జ్వర కేసు నమోదైన సందర్భంలో దోమల నివారణ చర్యలు అమలు చేపడుతున్నాము
9 సీజన్ లో వచ్చే వ్యాధులకు చికిత్స చేయడానికి అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయి.

# కాళేశ్వరంపై అబద్ధాలు కట్టిపెట్టండి

- రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎక్కడివి
- మంత్రి ఉత్తమ్ తదితరులపై హరీష్ రావు మండిపాటు

**సిద్దిపేట,మే31( వెలుతురు):**



కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాలేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు– ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటు–న్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

# తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో మూడున్నర దశాబ్దాలపాటు నిబద్ధతతో సేవలందించిన డి. వసంత్ రావు పాటిల్

- ఉద్యోగ విరమణ సన్మాన సభ డి. వసంత్ రావు పాటిల్ గారికి ఘనమైన అభినందన కార్యక్రమం
- టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి రాష్ట్ర శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ



**హైదరాబాద్ వెలుతురు 31 మే:**
తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖలో మూడున్నర దశాబ్దాలపాటు నిబద్ధతతో సేవలందించిన డి. వసంత్ రావు పాటిల్, 36 సంవత్సరాలుగా ప్రభుత్వ రంగంలో అనేక బాధ్యతలు నిర్వర్తించి, విశేష సేవల అనంతరం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా, ఆయనకు ఘనమైన ఉద్యోగ విరమణ సన్మాన సభ 31 మే 2025న %×హీూ% భవన్, కోటి, హైదరాబాద్లో మధ్యాహ్నం 12.00 గంటలకు ఘనంగా





నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ప్రముఖులు, ఉద్యోగ సంఘాల నేతలు, అధికారి ఉద్యోగులు, స్నేహితులు, సహచరులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభ పూర్వం వసంత్ రావు గారి సేవా ప్రస్థానాన్ని ఆవిష్కరించిన వీడియో ప్రదర్శించబడింది.
అధ్యక్షత డా. పద్మావతి, ప్రిన్సిపాల్, ప్రాంతీయ శిక్షణ కేంద్రం (స్త్రీ), కోటి, హైదరాబాద్, డా. రాజశేఖర్, ప్రిన్సిపాల్, మేల్ ట్రైనింగ్ సెంటర్, హైదరాబాద్
ముఖ్య అతిథులు
తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి రాష్ట్ర శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కృష్ణ యాదవ్, మల్లేశం, గండూరి వెంకట్, తదితర నేతలు
ప్రత్యేక ఆహ్వానితులు
టి.జి.ఓ. మెడికల్ అండ్ హెల్త్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు కె. శ్రీనివాస్, కార్యదర్శి సునీల్ రాజ్, తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్
రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు ప్రసాద్, జనరల్ సెక్రటరీ కిరణ్ రెడ్డి, కోశాధికారి జి. వెంకటేశ్వర్లు,
ఈ సభలో ప్రసంగించిన ప్రతి ఒక్కరు వసంత్ రావు గారి సేవలను ప్రశంసించారు. పబ్లిక్ హెల్త్ ఎడ్యుకేషన్ రంగంలో ఆయన వేసిన బలమైన పునాది, సమర్థవంతమైన బాధ్యత నిర్వర్తన, ఉద్యోగుల సమన్వయం, మానవీయతతో కూడిన పని తీరు గురించి హృద్యంగా మాట్లాడారు.
వక్తలు పేర్కొన్న అంశాలు:
ఆయన ఒక నిజమైన ప్రజాహిత నిపుణుడు



ఆయన వృత్తిపరమైన నిబద్ధత ప్రతి ఉద్యోగికి మార్గదర్శిగా నిలుస్తుంది
అతని నిష్కల్మష సేవలు ఎంతో మందికి స్ఫూర్తిదాయకం
ఈ సందర్భంగా వసంత్ రావు గారికి ఘన సత్కారం జరిపారు. శాలువా, స్మృతి చిహ్నం, పుష్పగుచ్ఛాలు అందించి ఆయన సేవలను కృతజ్ఞతగా గుర్తించారు. ఆయన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా గుర్తించి అభినందనలు తెలిపారు. సభను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ముఖ్య అతిథులు అభినందనలు తెలిపారు. వసంత్ రావు గారి ఉద్యోగ జీవితం కొత్త తరం ప్రభుత్వ ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని ప్రతీ ఒక్కరూ అభిప్రాయపడ్డారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు ఐ అండ్ పి ఆర్ లో రాజ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్నారు..

*కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ లక్ష్మణ్ కుమార్*

**కరీంనగర్ వెలుతురు మే 31:**
ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో



పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందరు, కనకయ్య, భూమయ్య శంకరయ్య చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్ శివాని పీ చిట్టమ్మ,ఆయేషా జగన్ బండారి భూమేష్ శ్రీనివాస్ తిరుపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహారాణి అహల్యాబాయి హెూల్కర్ జయంతిని పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...

- దేవాలయాలు , చారిత్రక కట్టడాలు, ధర్మశాలలను నిర్మించిన మహారాణి అహల్య బాయి హెూల్కర్....
- మాజీ మేయర్ సునీల్ రావు ....



**కరీంనగర్ వెలుతురు మే 31:**
మహారాణి అహల్య బాయి హెూల్కర్ 300 వ జయంతిని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుండి కరీంనగర్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రోజున ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి నాయకులు , మాజీ మేయర్ సునీల్ రావు మహారాణి అహల్య బాయి జయంతి సందర్భంగా వారికి బిజెపి వినయపూర్వక నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. అహల్య బాయి గొప్ప భారత మహారాణి అని కొనియాడారు. అహల్య బాయి 1767 నుండి 1795 వరకు 28 సంవత్సరాలు మాల్వాను పాలించారన్నారు. తన పాలనలో, 70 సంవత్సరాల జీవితంలో కాశీ నుండి కన్యాకుమారి వరకు, భారతదేశమంతటా అనేక దేవాలయాలు , సత్రాలు, ధార్మిక కేంద్రాలు , చారిత్రక కట్టడాలను దాదాపుగా 157 పుణ్య తీర్థాలలో, ప్రసిద్ధి క్షేత్రాలలో కేంద్రాలు ఏర్పాటుచేసిన ఘనత అహల్య భాయి హెూల్కర్ ది అన్నారు. ఆక్రమణదారులచే ధ్వంసం చేయబడిన అనేక ఆలయాలను పునరుద్ధరించారని , అందులో ముఖ్యంగా కాశీ విశ్వేశ్వర ఆలయం, సోమనాథ్ , కేదార్నాథ్ , గయా, ప్రయాగ , శ్రీశైలం , రామేశ్వరం , పూరి జగన్నాథ్ , బద్రీనాథ్ , నాసిక్ లాంటి అనేక పుణ్యక్షేత్రాల తో పాటు అనేక దేవాలయాలు ఉన్నాయన్నారు. వేల సంఖ్యలో దేవాలయాలు పునర్ నిర్మించినప్పటికీ మహారాణి అహల్య బాయి ఆదర్శమైన విరాడంబరమైన వ్యక్తిగత జీవితాన్ని గడిపారని అవునా పేర్కొన్నారు. మహారాణిగా మహేశ్వర్ లోని కూటలో కాకుండా చిన్న నివాసంలో నివసించేదని, నేలపై పడుకునేదని, నిత్యం శివనామ స్మరణ చేసిన వారిని తెలిపారు. . దానధర్మములతో వారసత్వంగా వచ్చిన ఆస్తులను ఖర్చు చేస్తూ ఆనాటి ప్రజల ఆదరణ పొంది, మన్నలనలను , పూజలను అందుకున్న ఏకైక మహారాణి అహల్య బాయి హెూల్కర్ అని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. మహారాణి అహల్య బాయి చరిత్రను ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, ఓబీసీ మోర్చజిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్ పుప్పాల రఘు , దండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్ , రాపర్తి ప్రసాద్ , జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి , దుబాల శ్రీనివాస్ బండ రమణారెడ్డి , లడ్డు ముందాడా , శ్రీనివాస్ , ఉగులే సుధాకర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , బండ సుమ , శిల్పా వేదం , గాయత్రి , గాజుల సప్న తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులపై వేట.. నంబాల ఎన్‌కౌంటర్

**నిరసనగా జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపు**

**మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల**

**రాయ్‌పూర్,మే31( వెలుతురు):**
వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయడమే లక్ష్యమని కేంద్రం పనిచేస్తున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించింది. ఇది గతేడాది నుంచి ఆపరేషన్ ఊపందుకుంది. మావోయిస్టు కీలక నేతలను భద్రతా దళాలు మట్టబెడుతున్నాయి. ఈ నేపథ్యంలో మావోయిస్టుల నుంచి ఓ లేఖ బయటకు వచ్చింది. ఆ లేఖలో మావోయిస్టు కేంద్ర కమిటీ జూన్ 10న భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు– పేర్కొన్నారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్లు రాసుకొచ్చారు.. మావోయిస్టు కేంద్ర కమిటీ అభయ పేరుతో లేఖ విడుదల చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లోని అబూజ్‌మడ్ అడవులు ఇన్నాళ్లు మావోయిస్టులకు కీలక స్థావరాలుగా ఉన్నాయి. కానీ అక్కడికి కూడా భద్రతా బలగాలు చొచ్చుకెళ్తున్నాయి. దట్టమైన అడవుల్లో అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ.. భద్రతా బలగాలు ముందుకెళ్తున్నాయి. ఫలితంగా తరచూ ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. పదుల సంఖ్యలో మావోయిస్టులు చనిపోతున్నారు. జవాన్లు వీరమరణం పొందుతున్నారు. కాగా.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మే 21న మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు– పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు– రివార్డు ఉందని తెలిపారు.

## చార్‌ధామ్ యాత్రకు భారీగా భక్తుల రాక

- గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తుల సందర్శన



**డెహ్రాడూన్,మే31( వెలుతురు):**
ఉత్తరాఖండ్ ఛార్‌ధామ్ యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. చార్‌ధామ్, దేశవ్యాప్తంగానే కాకుండా విదేశీ భక్తులు ఏటా ఎంతో ఆసక్తిగా తరలివస్తుంటారు. ఈ యాత్రను హిందువులు ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తుంటారు. జీవితంలో ఒక్కసారైనా చార్‌ధామ్ యాత్ర చేయాలనుకుంటారు. ఈ సీజన్‌లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్రకు రద్దీ పెరిగింది. మే 2న ఆలయ తలుపులు తెరుచుకున్నప్పటి నుంచి ఇంతవరకూ 6.5 లక్షల మంది కేదార్‌నాథ్‌ను దర్శించారు. గంగోత్రి, యమునోత్రి ధామ్‌లు అక్షయ తృతీయ పవిత్రదినాన తెరుకుకోవడంతో చార్‌ధామ్ యాత్ర అధికారికంగా ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కేదార్‌నాథ్ ధామ్ మే 2న, బద్రీనాథ్ ధామ్ మే 4న తెరుచుకున్నాయి. ఈ ఆలయాలు ప్రతి సంవత్సరం ఆరు నెలలే తెరిచి ఉంటాయి. శీతాకాలం అక్టోబర్-నవంబర్‌లో మూతపడి ఏప్రిల్-మే÷-లో తెరుస్తుంటారు. హిందువులు అత్యంత పవిత్రమైన యాత్రల్లో ఒకటిగా చార్‌ధామ్ యాత్రను హిందువులు భావిస్తుంటారు. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాధ్‌ను చుట్టిరావడాన్ని చార్‌ధామ్ యాత్ర అంటారు. క్లాక్‌వైజ్‌లో యాత్ర సాగిస్తుంటారు. యమునోత్రితో మొదలై ఆ తర్వాత గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్‌తో యాత్ర ముగుస్తుంది. ఏప్రిల్-మే, అక్టోబర్-నవంబర్ మధ్య భక్తులు ఈ యాత్రలను చేపడుతుంటారు.

## మిస్ వరల్డ్ గా ఓపల్ సుచాత

- అందాల కిరీటం దక్కించుకున్న థాయి యువతి

**హైదరాబాద్,మే31( వెలుతురు):**
72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది.




మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పొలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.

## 4న సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటన

**హైదరాబాద్,మే31( వెలుతురు):**
సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఉండనుంది. జూన్ 4వ తేదీన రావాలని సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించినట్టుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మీనాక్షి ఇచ్చే నివేదిక ఆధారంగా పిసిసి కార్యవర్గంతో పాటు-మంత్రివర్గ విస్తరణలో కూడా పలువురికి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

- సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
- ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పపట్టలేదు
- రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,మే 31( వెలుతురు):**
చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్‌ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# సింధు నది జలాలు, ఇండియా పాకిస్తాన్ మధ్య సంధికి వారధి కాగలదా ?



**జలం జీవనం, జలం సర్వప్రాణినాం ఉద్భవితే?**
**జలమే సర్వస్య ములం, జలమే సర్వమయం చ?**

అని నీటి ప్రాముఖ్యత తెలియచేస్తుంది ఈ శ్లోకం. మానవాళి మొత్తం నదుల వెంటనే నాగరికత, నగరాలూ వెలసి, ఒక నూతన ప్రపంచానికి పునాది వేసింది నదులు మాత్రమే. భారత దేశాన్ని పేరు ఇచ్చింది కూడా సింధు ( ఇండస్ ) నది మాత్రమే. ఇండియాకు గుర్తింపు కూడా ఇండస్ నదులు మాత్రమే అని అర్ధం అవుతుంది. మన జాతీయ గీతం లో కూడా స్పష్టంగా " పంజాబ్. సింధు, గుజరాత , మరాఠా, వింధ్య, హిమాచల, యమునా , గంగా" అని స్పష్టంగా మనం పాడతాం. ఒక విదంగా మన జాతీయ గీతం, మన కర్తవ్యాన్ని గుర్తు చేస్తుంది.

**సిన్ధుః జీవనదా శుభా,**
**వహతి శక్తిమయం జలం?**
**పావనీ పుణ్యదా నిత్యం,**
**రక్షతు భారతం సదా?**

అంటే సింధు జలాలు శక్తి సంపన్నం, సదా భారత్ ను రక్షిస్తుంది అని అర్ధం. పూర్వ కాలంలో సింధు నది పరాయి ఆక్రమణ దారులకు ఒక జల రక్షణ కవచంలాగా ఉండేది. సింధు నది, దాని ప్రభావం, సింధు నది భారత్ పాక్ మధ్య సంధికి లేదా పాకిస్తాన్ భారత్లో విలీనానికి ఎలా ఉపయోగపడుతుందో విశ్లేషిద్దాం.

సింధు నదికి ప్రధానంగా 6 ఉపనదులు ( ఇండస్, చీనాబ్, ఝెలుమ్, రవి, బియాస్ , సట్లెజ్ ) భారత్ హిమాలయాలలో మొదలు అయ్యి, భారత్ లోని లడక్, జమ్మూ, కాశ్మీర్, హిమాచల్, పంజాబ్ మీదుగా , పాక్ ఆక్రమిత కాశ్మీర్, గిల్గిట్ , పాకిస్తాన్ లోని పంజాబ్ , తర్వాత సింద్ ప్రాంతంలో ప్రవహించి, అరేబియాన్ సముద్రంలో కలుస్తుంది. ఈ ప్రాంతమే ఇండస్ వాలీ నాగరికతకు, భారత దేశ పునాదికి మూలం.

సింధు ( ఇండస్ ) నది జలాల సామర్ధ్యం : రిగ్వేద లో 10 మండలంలో సింధు నది గురించి స్తోత్రం

**త్వం సిన్ధో సరస్వతీ కుబేర ఇవ వాజినీ**
**అస్మే ధేహి శ్రవో బృహత్**

( సింధు సరస్వతీ లాంటి , కుబేరుని వంటి ధనవంతురాలివి.మాకు గొప్ప ఖ్యాతి, శౌర్యం ప్రసాదించు.)

ప్రతి ఏడాది హిమాలయాల నుండి సింధు నది ద్వారా దాదాపు 6700 -7700 (టీఎంసీ ) జలాలు ప్రవహిస్తాయి , అందులో దాదాపు 75% - 80% భారత్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుండి ఉత్పత్తి అవుతుంటే , పాకిస్తాన్ లో కేవలం 20-25%, అది కూడా కేవలం రుతుపవనాల ఆధారిత వర్షాదిరిత నిరుమాత్రమే. ఉదాహరణకు మొత్తం గోదావరి, కృష్ణ నదుల నీటి ప్రవాహం కేవలం 6000 టీఎంసీ నీళ్లు మాత్రమే.

**ఇండస్ వాటర్ ట్రీటీ :**

1) 1960 ప్రపంచ బ్యాంక్ మధ్య వర్తిత్వంతో భారత్ ప్రధాని నెహ్రూ పాకిస్తాన అధ్యక్షుడు ఫెయిల్డ్ మార్షల్ అయూబ్ ఖాన్ కరాచీలో ఒప్పందం చేసుకోవటం జరిగింది.
2) ఒప్పందం ప్రకారం భారత దేశానికి 15%, పాకిస్తానుకు 85% నీళ్ల వాటా,
3) తూర్పు నదులు అయినా రవి, బయాస్, సట్లెజ్ భారత్ కు, పడమర ఉన్న ఇండస్, చీనాబ్, ఝెలుమ్ పాకిస్తాన్ దేశానికి
4) భారత పడమర నదుల మీద కేవలం ఎలెక్ట్రిసిటీకి మాత్రమే ఉపయోగించాలి
5) భారత్ దేశం తూర్పు నదులను వాడుకోకుండా 10 సంవసరాలు పాకిస్తాన్ కు ఆటంకం లేకుండా నీళ్లు ఇవ్వాలి
6) పాకిస్తాన్ లో ఇండస్ నది మీద ప్రాజెక్టులు, బ్యారేజీలు, కాల్వలు కట్టుకోవడానికి భారత దేశం 62 మిలియన్ పౌండ్స్ విరాళంగా ఇవ్వాలి
7) ఈ ఒప్పందం రెండు దేశాల మీద ఎలాంటి సమస్యలు ఉన్న కొనసాగాలి
8) పాకిస్తాన్ అనుమతి లేకుండా ఇండియా ఇండస్ మీద ఎలాంటి ప్రాజెక్టు కట్టగూడదు.

**విస్మయం కల్గించే విషయం ఏమిటటంటే అప్పటికే**

1) 1948 లో పాకిస్తాన్ , పాకిస్తాన్ ప్రేరేపిత ట్రైబల్ ఆర్మీ కొంత జమ్మూ, కాశ్మీరు, గిల్గిట్ బాల్తిస్తాన్ ఆక్రమించుకున్నాయి
2) సమస్య యునైటెడ్ నేషన్స్ లో జటిలం
3) ఇండియా ఇండస్ పరివాహక ప్రాంతంలోని పై బాగానే ఉన్నాం కనుక, పాకిస్తాన్ భారత్ మీద ఆధారపడి ఉంది. అవసరం పాకిస్తాన్ ది , ఇండియా డి కాదు.
4) ముందు చూపు లేకుండా 75% పరివాహక ప్రాంతం భారత్ లో ఉన్న , 85% హక్కు పాకిస్తాన్ కు కల్పించడం హాస్యాస్పదం
5) అప్పుడు భారత దేశమే చిప్ప పట్టుకొని అనేక దేశాల దగ్గర "భవతి బిక్షాన్ దేహి" అని అడుక్కునే రోజులలో 62 మిలియన్ పౌండులు పాకిస్తానుకు ఇండస్ నది మీద ( పాకిస్తాన్ లో ) ప్రాజెక్టులు కట్టుకోవడానికి విరాళంగా ఇచ్చిన ఘనత మన జవహర్ లాల్ నెహ్రూ గారిది. ఉదారణకు 62 మిలియన్ పౌండులకు 1960 లో 154. 42 మెట్రిక్ టన్నుల బంగారం వచ్చేది (అప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్న మొత్తం బంగారం నిల్వ కేవలం 200 -300 మెట్రిక్ టన్నులు మాత్రమే ) . ఇప్పుడు ఉన్న రేట్ ప్రకారం గ్రాముకు ? 9606, అంటే 1,46,899.75 కోట్లు( 1.46 లక్షల కోట్లు ) , మన నెహ్రూ గారి పాకిస్తానుకు విరాళం ఇచ్చారు. ఇది మొత్తం 10 విడతలలో ఇవ్వడం జరిగింది. నెహ్రూ గారిది ఎంత మంచి దాతృత్వం అంటే 1965 లో పాకిస్తాన్ ఆపరేషన్ గిల్బ్రట్లర్ - ద్వారా జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో భారత దేశం పై యుద్దానికి దిగిన కూడా నెహ్రూ గారు పాకిస్తాన్ కు ఇచ్చే విరాళం అప లేదు.

**పాకిస్తాన్లో ఇండస్( సింధు ) నది ప్రభావం:**

90% వ్యవసారం , 5.2 కోట్ల ఎకరాలకు సాగు నీరు , ( గోధుమ, వరి, పత్తి , చెరుకు ) , టెక్స్టైల్ పరిశ్రమ( 60% ఎగుమతుల వాటా ) , సిమెంట్, ఎరువుల తయారీ, 7000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి, జీడీపీలో 30% వాటా, మత్య సంపద, 15 కోట్ల మందికి తాగు నీరు సరఫరా, భూగర్భ జలాల పెంపు. ఒక విదంగా చెప్పాలంటే మాయలఫకీరు ప్రాణం చిలకలో ఉన్నట్లు, పాకిస్తాన్ ఆయు పట్టు సింధు నదిలో ఉంది అంటే అతిశయోక్తి కాదు.

ప్రస్తుతం భారత్ దేశం ఇండస్ నది జలాల ద్వారా వస్తున్నా ప్రభావం : 1) 2.3 కోట్ల ఎకరాలకు , పంజాబ్, హిమాచల్ , జమ్మూ కాశ్మీర్ , రాజస్థాన్ కు నీటి సరఫరా, 4300 మెగా వాట్ల హైడ్రో పవర్ ఉత్పత్తి. ఇది కేవలం ఇండస్ నది పైన కేవలం 15 -20 % మాత్రమే భరత్ తమ హక్కులను వాడుకుంటుంది.

**సింధు నది జలాలు భారత్, పాకిస్తాన్ మధ్య సంధికి వారధి దోహదపడవచ్చా ?**

సింధు జలాలు చాల శక్తివంతమైనవి. అందులో దాదాపు 50,000 మెగావాట్ల పవర్ దాగి ఉంది. అందుకే సింధు నది గురించి రిగ్వేద లో

**నదీనాం శ్రేష్ఠా సింధురే**
**గర్జతే ఇంద్రవత్ శుభా**
**సరస్వతీమపి త్యజ్య**
**సింధుం వందే మహాజలమ్?**

అంటే సింధు నది అత్యంత శ్రేష్టమైనది, ఇంద్రుడిలా యుద్ధంలో గర్జిస్తోంది, సరస్వతి కంటే తేజోవంతమైనది, ఈ మహత్తరమైన నదిని నేను నమస్కరిస్తున్నాను.
అందుకే సింధు నది జలాలు సంధికి శ్రీకృష్ణ రాయబారానికి మించిన జల ఖడ్గం కాగలదు.

**సిందు నదిపై భారత "భారత్ సింధు అభియాన్' మొదలు పెట్టాలి.**

1) భారత్ సింధు జలాల పూర్తిగా వినియోగానికి యుద్ధ ప్రాదిపదికిన సన్నాహాలు మొదలు పెట్టాలి. వియన్నా కన్వెన్షన్ ఆన్ ట్రీటీస్ ( ఆర్టికల్ 60 ) ప్రకారం ఇండస్ రద్దు లేదా పునపరిశీలన చేసే అధికారం భారత్ కు ఉంది.
2. ఇరిగేషన్ , జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణం. వెంటనే చీనాబ్, ఇండస్, ఝెలుమ్ నదులపై భుర్సార్ డ్యామ్, ఉర్జ్ మల్టీ పర్పస్ డాం, సవాల్కోట్, జిస్పా, పాకాల కోట్, రాట్లే , కిరు డ్యాములు నిర్మాణం, ఇండస్ మీద శయోక్, నుబ్రా గ్లాసియల్ కాంట్రల్ డ్యామ్ నిర్మాణం చేసి, నూతనంగా జమ్మూ, కాశ్మీర్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రా లలో 2.5 కోట్ల ఎకరాల సాగు నీటికి శ్రీకారం చుట్టాలి. ప్రధానంగా ఇంటర్ బేసిన్ లింక్ క్యానల్స్, టన్నెల్స్ అవసరం.
3) జల విద్యుత్ కేంద్రాల నిర్మాణ%శీ% : అత్యల్ప ఖర్చుతో, సింధు జలాల నుండి దాదాపు 20,000 అదనపు మెగావాట్ల ఉత్పత్తి చేయవచ్చు. దానికి రాట్లే, పాకుల్ , కిరు, కీర్తయి, భూర్సుర్, క్వార్, సవాల్ కోట్, దుంకర్, తమాషా ప్రాజెక్టులను పూర్తీ చేయాలి.
4) ఖర్చు ఎంత ? అన్ని ప్రాజెక్టులు పూర్తీ చేయటానికి దాదాపు 2.5 - 3.5 లక్షల కోట్ల ఖర్చు అవుతుంది. భారత్ పాకిస్తాన్ తో ఒక నెల యిద్దాం చేస్తే ప్రత్యేక్ష , పరోక్ష ఖర్చు దాదాపు 5 - 8 లక్షల కోట్లు అవుతుంది.

**భారత్ సిందు జలాల సంపూర్ణ వినియోగం, పాకిస్తాన్లో తలెత్తే సమస్యలు:**

1) 90% పాకిస్తాన్ వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, తాగు నీరు ఇండస్ నది మీద ఆధారపడి ఉన్నందున తీవ్రమైన సాగు, తాగు నీటి సమస్య ఉత్పన్నమయ్యేది.
2) పాకిస్తాన్ లోని పంజాబ్, సింధు ప్రాంతం నీటి ఎద్దడితో ప్రాంతాల మధ్య పో'రాటాలు మొదలు అవుతాయి.
3) 90% పాకిస్తాన్ సైన్యం పంజాబ్ ప్రాంతం వారు కాబట్టి, సైన్యం మీద పూర్తీ వ్యతిరేకత మొదలు అవుతుంది.
4) పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలి 'తుంది
5) అనివార్యంగా పాకిస్తాన్ భారత్ దేశాన్ని సంధి కొరకు ప్రాధేయపడవలసిన అవసరం వస్తుంది.

**సంధికి మార్గాలు ఎలా ఉండవలసిన అవసరం ఉంది ?**

1) పాక్ ఆక్రమిక కాశ్మీరును భారత్ లో శాంతియుతంగా కలపటం లేదా పాకిస్తాన్ భారత్ లో విలీననానికి అంగీకరించడం
2) ముఖ్యమైన టెర్రరిస్టులను భారత్ కు అప్పగించడం, పాక్ ఆక్రమిత కాశ్మీరు భారత్ లో కలపడం
3) పాకిస్తాన్లో పంజాబ్, సింద్ , బలుచిస్తాన్, నార్త్ వెస్ట్ ఫ్రంట్ నీరు మధ్య విబేధాలు,పాకిస్తాన్ నాలుగు ముక్కలుగా విడిపోవడం
4) పాకిస్తాన్ లోని అణ్వస్త్రాలను అంతర్జాతీయ అణు సంస్థకు అప్పగించడం లేదా పాకిస్తాన్ దుస్సాహసం చేస్తే ఆపరేషన్ సిందుర్ పూర్తీ స్థాయిలో అమలు చేయడం. ఇందులో కచ్చితంగా సింధు నది జలాలు సంధికి లేదా పాకిస్తాన్ అనే శిశుపాల సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుంది. అది అమ్రిత్ కాల్ , 2047 , భారత దేశానికి స్వతంత్రం వచ్చి 100 సంవత్సరాలకు లేదా అంతకు ముందు జరిగే అవకాశం ఉంది. దానికి ప్రధానంగా భారత్ ఆర్థికంగా ఇంకా బలపడాలి, అందుకు 140 కోట్ల భారత ప్రజలు " అఖండా భారత్" స్థాపనకు సింధు నది "జల శక్తిని" సద్వినియోగం చేసుకోవాలి.




డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

- అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు
- ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష
- బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,మే 31( వెలుతురు):**
ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార



నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు- చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్‌ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు. టాయిలెట్లను విద్యార్థులు కడగాలని ఆదేశాలు ఇచ్చిన అలుగు వర్షినిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలుగు వర్షినిని వెంటనే సస్పెండ్ చేయాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఎర్త్ ఎవరికి..బెర్త్ ఎవరికి...

## ఆ నలుగురికి చెక్...



**హైదరాబాద్, మే 31, ( వెలుతురు)**

తెలంగాణ కాంగ్రెస్‌లో పదవుల భర్తీ డైలీ ఎపిసోడ్ అయిపోయింది. రోజుకో ట్విస్ట్..క్లైమాక్స్‌లో ఇంటర్వెల్ రేంజ్‌లో ఏదో ఒక అడ్డంకి వచ్చి పడుతూనే ఉంది. అయితే ఈసారి అన్నింటినీ క్లియర్ చేస్తూ పార్టీ అధిష్టానం ముందుకెళ్తోందట. జూన్ మొదటి వారంలో క్యాబినెట్ విస్తరణ చేయాలని ఫిక్స్ అయినట్లు పార్టీ వర్గాల టాక్. అందుకు అనుగుణంగా పార్టీ కమిటీలను కూడా ఒక్కొక్కటిగా భర్తీ చేస్తోంది. పార్టీ అతి కీలకమైన పీఏసీతో పాటు అడ్వైజరీ, క్రమశిక్షణ కమిటీ, డీలిమిటేషన్ కమిటీ, సంవిధాన కమిటీలను నియమిస్తూ ఏఐసీసీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో మిగతా వాటికి లైన్ క్లియర్ అయ్యిందనే చర్చ పార్టీలో జోరుగా నడుస్తోంది.కమిటీల నియామకంతో క్యాబినెట్ కూర్పుపై ఇన్ డైరెక్ట్‌గా ఇండికేషన్ ఇచ్చినట్లేననే చర్చ పార్టీలో జరుగుతోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక కమిటీ అయిన పీఏసీలోకి నలుగురు మంత్రులు మినహా అందరికి అవకాశం కల్పించారు. పీఏసీలో క్యాబినెట్ మంత్రులందరూ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారని మెన్షన్ చేసినా.. నేరుగా ఆ నలుగురు మంత్రుల పేర్లు లేకపోవడం చర్చకు దారితీస్తోంది.ప్రధానంగా పీఏసీలో కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలకు ఛాన్స్ దక్కలేదు. వీరిలో కొండా సురేఖకు క్యాబినెట్ నుంచి కచ్చితంగా ఉద్వాసన పలుకుతారనే చర్చ బలంగా నడుస్తోంది. అందుకే ఆమె ప్లేస్‌లో పీఏసీ కమిటీలోకి అదే సామాజికవర్గం మున్నూరు కాపుకు చెందిన ఆది శ్రీనివాస్‌కు కమిటీలో చోటు దక్కిందంటున్నారు. దీని ద్వారా మంత్రివర్గంలో కూడా ఆది శ్రీనివాస్‌కు పక్కా ఛాన్స్ ఉంటుందనే టాక్ నడుస్తోంది.ఇక మిగతా మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు ఎందుకు ఛాన్స్ రాలేదనే చర్చ జరుగుతోంది. పీఏసీ కమిటీలో ఛాన్స్ దక్కని మిగతా ముగ్గురు మంత్రులకు చెందిన సేమ్ సామాజిక వర్గం నుంచి ఇతర నేతలకు అవకాశం కల్పించడంలో వ్యూహం ఏమై ఉంటుందనే చర్చ జరుగుతోంది.మంత్రి జూపల్లి సామాజికవర్గానికి చెందిన ప్రేమ్‌సాగర్ రావుకు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సామాజికవర్గానికి చెందిన సుదర్శన్‌రెడ్డికి, తుమ్మల నాగేశ్వరరావు సామాజిక వర్గానికి చెందిన జెట్టి కుసుమ్ కుమార్‌కు ఛాన్స్ దక్కింది. ఇలా వీరికి ఛాన్స్ ఇవ్వడంలో మతలబు ఏంటనేది హాట్ టాపిక్‌గా మారింది. ప్రేమ్‌సాగర్ రావు, సుదర్శన్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. జెట్టి కుసుమ్ మాత్రం ఏ సభలో కూడా ప్రాతినిధ్యం లేదు. అయితే మంత్రి తుమ్మల పార్టీ కార్యక్రమాల్లో యాక్టివ్‌గా పాల్గొనరు కాబట్టి ఆ ప్లేస్‌లో సీనియర్ నేత జెట్టికి అవకాశం ఇచ్చారనే టాక్ ఉంది.పీఏసీలో మంత్రులకు చోటు కల్పించకపోవడం ఒక చర్చ అయితే.. రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న వారిని పార్టీ పదవుల్లో నియమించడంపై చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా ఉన్న సిరిసిల్ల రాజయ్య, రైతు కమిషన్ మెంబర్‌గా ఉన్న రాములు నాయక్‌కు పీఏసీలో చోటు కల్పించడం చర్చకు దారి తీసింది. రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలను పార్టీ కమిటీల్లోకి తీసుకోవడం ఏంటన్నది కాంగ్రెస్ నేతలకే అర్థం కావటం లేదట. అయితే పీఏసీ కమిటీ లిస్ట్‌లో ఎవరికి చోటు కల్పించారో.. ఎవరు ఎంపిక చేశారో కూడా పీసీసీ చీఫ్‌తో సహా ఎవరికి తెలియదట. అధిష్టానం డైరెక్టుగా లిస్ట్ ఇచ్చినట్లు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇక పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టుల విషయంలో కూడా కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా సంపత్ కుమార్, బలరాం నాయక్, రోహిణ్ రెడ్డి, ఫహీం ఖురేషిల పేర్లు దాదాపు ఖరారైనట్లు చర్చ జరుగుతోంది. ఈ కమిటీ విషయంలో స్పష్టత రాగానే వర్కింగ్ ప్రెసిడెంట్లతో పాటు జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ల పోస్టులను భర్తీ చేస్తారట. ఒక్క పీఏసీ కమిటీ నియామకం రకరకాల చర్చలకు దారి తీస్తోంది. క్యాబినెట్ కూర్పు, వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకానికి అదొక ఇండికేషన్ అంటున్నాయి హస్తం పార్టీ వర్గాలు. క్యాబినెట్ కూర్పు జూన్ మొదటి వారంలో ఉండనున్న నేపథ్యంలో ..ఛాన్స్ దక్కే లక్కీ పర్సన్ పేర్ల విషయంలో ఒకటి, రెండు రోజుల్లో మరింత స్పష్టత రానుంది.

# సినీ పరిశ్రమ సమస్యల అధ్యాయానికి కమిటీ

- తెలుగు ఫిలిం ఛాం బర్ కీలకప్రకటన




**విశాఖపట్నం, మే 31, ( వెలుతురు)**

తెలుగు సినీ పరిశ్రమలో గత కొన్నిరోజులుగా నడుస్తున్న థియేటర్ల బంద్ అంశంపై తెలుగు ఫిలిం ఛాం బర్ కీలకప్రకటన చేసింది.విశాఖ దొండపర్తిలోని తెలుగు ఫిలిం ఛాంబర్ కార్యాలయంలో అధ్యక్షుడు భరత్భూషణ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఇందులో ప్రొడ్యూసర్లు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లతోపాటు సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ సంక్షోభానికి కీలకంగా భావిస్తున్న సినిమా టిక్కెట్ల రేట్లు, థియేటర్ల నిర్వహణ, పర్సంటేజీలు, పైరసీ, రెమ్యూనరేషన్లు, తిను బండారాల ధరలు వంటి అంశాలపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. మూడు విభాగాల నుంచి తొమ్మిదేసి మంది తో మొత్తంగా 27 మందితో సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఓ కమిటీని నిర్ణయించాలని సమావేశం తీర్మానించింది. త్వరలోనే కమిటీ సభ్యులను వెల్లడి స్తామని ప్రకటించింది.రాష్ట్రప్రభుత్వం సినీ పరిశ్రమ మధ్య సానుకూల వాతావరణం నెలకొనేలా చూడాలనే అభిప్రా యం సమావేశంలో వ్యక్తమైంది. రాష్ట్రప్రభుత్వం చెబు తున్న సినీ పాలసీపై కూడా కసరత్తు చేయాలని నిర్ణయిం చింది. ఈ మేరకు కొత్త సినిమాల విడుదలకు ఆటంకాలు లేకుండా చూడాలనీ, పెద్ద సినిమాలకు ధరల పెంపునకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయత్నాలు చేయా లనీ, థియేటర్లు యథావిధిగా పనిచేసేలా ఛాంబర్ తరపున ప్రయత్నాలు కొనసాగిస్తామని అధ్యక్షులు భరత్భూషణ్, ప్రధాన కార్యదర్శి దామోదరప్రసాద్ వెల్లడించారు. సినిమా టికెట్ల ధరలు, థియేటర్ల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, పర్సంటేజీల విధానం వంటి ప్రధాన అంశాలపై ఈ సమావేశంలో కూలంకషంగా చర్చిం చినట్లు సి.కల్యాణ్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయిం చినట్లు ఆయన వెల్లడించారు.డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల సంఘాలకు చెందిన సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని,ప్రతి సంఘం నుంచి తొమ్మిది మంది చొప్పున మొత్తం 27 మంది సభ్యులతో ఈ కమిటీ ఉంటుందని సి.కల్యాణ్ పేర్కొన్నారు. కమిటీలో పాలుపంచుకునే సభ్యుల పేర్లను తొలుత ప్రభుత్వానికి తెలియజేస్తామని, అనంతరం సోమవారం నాడు కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను మీడియాకు వెల్లడిస్తా మని ఆయన స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే నే తన లక్ష్యం అంటున్నా హరికృష్ణ

- శివ్వంపేట ఎంపీపీగా రెండుసార్లు
- ఉత్తమ సర్పంచ్ గా రాష్ట్రపతితో నిర్మల్ పురస్కార్ అవార్డు




**మెదక్ వెలుతురు మే 31 :**

తెలంగాణ రాష్ట్రంలోనే చతురత కలిగిన రాజకీయ నాయకుడిగా పేరు కల్లూరి హరికృష్ణ పేరు గడించారు. మెదక్ జిల్ల శివ్వంపేట మండల పరిధిలోని ఎదుల్లాపూర్ గ్రామానికి చెందిన కల్లూరి ముత్యాలు రాణెమ్మ దంపతులకు ద్వితీయ సంతానంగా కల్లూరి హరికృష్ణ 1979 జూన్ 1న నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానలో జన్మించారు. ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం శ్రీ బాలాజీ కాన్వెంట్ స్కూల్ శివ్వంపేట మండల కేంద్రంలో 1982 నుంచి 85 వరకు ఒకటవ తరగతి నుంచి మూడవ తరగతి వరకు చదువుకున్నారు. 1986 నుంచి 1993 వరకు తూప్రాన్ చిల్డ్రన్ స్కూల్ 4వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకున్నారు. 1994 నుంచి 1996 వరకు హైదరాబాద్ నగరం ఎస్సార్ నగర్ లోని త్రివేణి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. 1997 నుంచి 1999 వరకు ఎస్సార్ నగర్ లోని విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ లో డిగ్రీ పూర్తి చేశారు. ఇదే సమయంలో తన రాజకీయ గురువు మదన్ రెడ్డి కి ప్రియా శిష్యుడుగా 1999 అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి తెలుగుదేశం పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా నర్సాపూర్ నుంచి పోటీ చేసిన మదన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. అదే ఎన్నికల్లో హరికృష్ణ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి అయిన మదన్ రెడ్డికి మద్దతుగా గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అప్పటినుంచి 2003 సంవత్సరం వరకు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణ పని చేశారు. 2006 సంవత్సరంలో హరికృష్ణ తెలుగుదేశం పార్టీ నుంచి ఎదుల్లాపూర్ సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. సర్పంచ్ గా ఎన్నికైన హరికృష్ణ తన రాజకీయ ఎదుగుదలకు ఇదే సరైన సమయం గా భావించి రాజకీయ వ్యూహంతో ముందుకు సాగారు. అందులో భాగంగానే మండలంలో ఉన్న సర్పంచ్ లందరి చేత మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా హరికృష్ణను ఎన్నుకున్నారు. ఇదే సమయంలో జిల్లాలో కూడా తనదైన ముద్ర వేయడానికి హరికృష్ణ తనకు తానుగా గుర్తింపు తెచ్చుకోవడానికి జిల్లా సర్పంచుల ఫోరం కోశాధికారిగా ఎన్నికై పనిచేశారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీలో మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, జిల్లా కార్యదర్శిగా ఒక పర్యాయం కొనసాగారు. అయితే రాజకీయంగా రాణించాలంటే, చిత్తశు ద్ధితో ప్రజాసేవ చేయాలంటే, రాజకీయంగా కేవలం సర్పంచ్ పదవీ సరిపోదని గ్రహించి, ఒకపక్క రాష్ట్రంలో కే. చంద్రశేఖర రావు నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ మలీ దశ ఉద్యమం ఎగసిపడుతూ ఉధ్రూతలు ఊగుతుంది. ఇదే సమయంలో హరికృష్ణ తెలంగాణ ఉద్యమం పైపు ఆకర్షితులై



2010 హత్నూర మండలం దౌల్తాబాద్ లో చౌరస్తాలో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వచ్చిన కేసీఆర్ సమక్షంలో, హరికృష్ణ తన వెంట వచ్చిన 12 మంది తెలుగుదేశం సర్పంచులు, ఇద్దరు ఎంపిటిసిలతో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇదే 2010 సంవత్సరంలో హరికృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయన టిఆర్ఎస్ లో చేరిన తర్వాత శివంపేట మండలంలో క్షేత్రస్థాయి నుంచి తన అనుచర గణాలతో కలిసి గ్రామాలలో మహిళలను, రైతులను, యువజన సంఘాలను తెలంగాణ ఉద్యమ వైపు ఆకర్షితులను చేసి మండలంలో తెలంగాణ రాష్ట్ర సమితి బలమైన రాజకీయ శక్తిగా తీర్చిదిద్దడంలో తనదైన పాత్ర పోషించారు. ఒకపక్క సర్పంచ్ గా పని చేస్తూనే, సొంత గ్రామం పై ఉన్న మక్కువతో ఎదుల్లాపూర్ గ్రామాన్ని కేవలం రెండు నెలల సమయంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు, ప్రధాన కోడళ్ళల్లో చెత్త రింగులను ఏర్పాటు చేయించారు. ఎక్కడ కూడా మురికి కుపాలు, చెత్తాచెదారాలు, పెంట కుప్పలు లేకుండా ఎదుల్లాపూర్ ను ఒక అధునాతన గ్రామంగా, 100 శాతం సంపూర్ణ పారిశుధ్యంగా తన గ్రామాన్ని సుందరీకరించారు. హరికృష్ణ సేవలను గుర్తించిన కేంద్ర బృందం గ్రామంలో పర్యటించి ఉత్తమ గ్రామంగా ఎదుల్లాపూర్ ను ఎంపిక చేసి, 2008 సంవత్సరంలో అప్పటి భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా హరికృష్ణ నిర్మల్ గ్రామ పురస్కారం అవార్డు అందుకున్నారు. అదేవిధంగా 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అప్పటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా శు భమా అవార్డు అందుకున్నారు. ఇదే సంవత్సరంలో అప్పటి మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డును సైతం హరికృష్ణ సొంతం చేసుకున్నారు. 2011 నుంచి ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 2014 వరకు పనిచేశారు. ఇదే సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో హరికృష్ణ మండల పరిధిలోని చిన్నగొట్టిముక్ల గ్రామం నుంచి టిఆర్ఎస్ ఎంపిటిసి అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందారు. అయితే ఎన్నికల్లో హరికృష్ణ వ్యతిరేకంగా రాజకీయ శక్తుల ఏకీకరణ జరిగి ఆయనను రాజకీయంగా ఎదగకుండా చేసేందుకు కుయుక్తులు పన్ని, ఎన్నికల ఓడించేందుకు తన ఇంట్లో జరిగిన ఒక ఘటనను ప్రాదేశిక నియోజకవర్గం లోని ఓటర్లకు గుర్తు చేస్తూ ప్రత్యర్థులందరూ ఎదుల్లాపూర్, తిమ్మాపూర్, చిన్నగొట్టిముక్ల గ్రామాలలో విషప్రచారం గావించిన మూడు గ్రామాల ప్రజలందరూ హరికృష్ణ వైపు నిలబడి హరికృష్ణ బంపర్ మెజార్టీతో ఎంపీటీసీగా గెలిపించారు. ఈ దెబ్బతో హరికృష్ణ ద్విముఖ వ్యూహం ముందు ప్రత్యర్థులందరూ చిత్తు అయిపోయారు. ఇదే సమయంలో హరికృష్ణ అంకుటిత దీక్ష, రాజకీయ సంకల్పంతో ఎంపీపీ కావాలనే దృఢ నిర్ణయానికి వచ్చి టిఆర్ఎస్ తరఫున గెలుపొందిన ఎంపిటిసి లందరూ, ఒక్కరు మినహ మిగతా ఎంపిటిసి లు అందరూ హరికృష్ణ వైపు అనుకూలంగా నిలబడి టిఆర్ఎస్ పార్టీలోనే గట్టి పోటీ ఎదురైనప్పటికీ, టీఆర్ఎస్ హైకమాండ్ పార్సిల్ ఉత్తర్వులను కూడా హరికృష్ణ దిక్కరించి, 8 మంది ఎంపిటిసిల మద్దతుతో తొలిసారిగా ఎంపీపీగా ఎన్నికయ్యారు. అయితే హరికృష్ణ ఎంపీపీగా ఎన్నికైనప్పటి నుంచి నిర్విరామంగా, జిల్లాస్థాయి అధికారులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, మరొపక్కా రాజకీయ ప్రత్యర్థులతో నెగ్గుకు వస్తూ, మండలంలో అనేక రకాల ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ, శివంపేట మండలాన్ని జిల్లాలోనే ఉత్తమ మండలంగా తీర్చిదిద్దారు. ఇదే సమయంలో మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, తాసిల్దార్, ఇలా అందరినీ ఇప్పటికప్పుడు సమన్వయం చేస్తూ, మండలంలో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మింపజేశారు. గ్రామాలలో ఉన్న ఇనుప స్తంభాలాను తొలగించి, సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయించారు. పాంబండలో దారికి అడ్డంగా ఉన్న బండను బ్లాస్ట్ చేయించి గ్రామానికి దారిని నిర్మించారు. కొన్ని గ్రామాలకు అంతర్గత సీసీ, బీటీ రోడ్లు, అలాగే లింకు మెటల్ రోడ్లు సైతం అభివృద్ధి చేశారు. మరోపక్క రాజకీయంగా అప్పటి మంత్రి హరీష్ రావు ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటూ, హుజురాబాద్, కొడంగల్, నారాయణఖేడ్, మునుగోడు, స్టేషన్ ఘన్ పూర్ అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో, అలాగే జిహెచ్ఎంసి, సిద్దిపేట మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేస్తూ, త్రిముఖ రాజకీయ వ్యూహంతో టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం రేయింబవండ్లు కష్టపడి చేస్తూ, వారిని గెలిపించడంలో కీలకంగా పనిచేశారు. 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మండల కేంద్రమైన శివంపేట నుంచి ఎంపీటీసీగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొంది రెండవ పర్యాయం ఎంపీపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సమయంలో మండలాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిది, రాష్ట్రంలోనే ఉత్తమ ఎంపీపీగా, మంత్రి హరీష్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సభ్యుడిగా జిల్లా పరిషత్ లో సైతం పని చేశారు. 2021 సంవత్సరంలో ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే టిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సోదరుడైన హవేళీ ఘన్ పూర్ ఎంపీపీ నారాయణరెడ్డి పేరును సూచిస్తూ, సీల్డ్ కవర్ లో ఉత్తర్వులు పంపింది. ఇక్కడ కూడా హరికృష్ణ తన రాజకీయ చతురత ప్రదర్శించారు జిల్లాలో ఉన్న ఎంపీపీలందరూ హరికృష్ణ నే, మా నాయకుడని, జిల్లా లోని ఎంపీపీ లందరూ ముక్తకంతంతో ఎంపీపీల ఫోరం మెదక్ జిల్లా అధ్యక్షునిగా హరికృష్ణను ఎన్నుకున్నారు. 2023 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షణలో జరిగిన జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి హాజరై ఇక్కడి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను జాతీయ సదస్సులో సవివరంగా, వివరణలు ఇస్తూ, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మన్ననలు పొందారు. 2023 డిసెంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సాపూర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా హరికృష్ణ పోటీ చేసేందుకు, టికెట్ కోసం విశ్వ ప్రయత్నం చేశారు. కొన్ని కారణాలవల్ల హరికృష్ణకు పార్టీ టికెట్ రాకున్నా, ఆ ఎన్నికల్లో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం హరికృష్ణ చిత్తశుద్ధితో పనిచేసీ తన ప్రతిభను కనబరిచారు. అయితే భవిష్యత్తులో తాను ఎమ్మెల్యేను అవుతానని అందుకు ప్రాణాళీక రచించుకొని హరికృష్ణ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ పునర్విభజనలో తూప్రాన్ గనుక నియోజవర్గ కేంద్రంగా ఏర్పడితే తూప్రాన్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు హరికృష్ణ ఇప్పటికే పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే ఆయన శివంపేట, వెల్దుర్తి, మాసాయిపేట, చేగుంట, తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో ఇప్పటినుంచే విస్తృతంగా పర్యటిస్తూ, అక్కడ ఏ కార్యక్రమం జరిగిన అందులో భాగస్వామి అవుతున్నారు. ఆయా మండలాల రాజకీయ నాయకులు, కార్యకర్తలతో మమేకం అవుతూ అందర్నీ కలుపుకొని ముందుకు సాగిపోతున్నారు.

# లక్షకు లక్ష అంటూ చీటింగ్

**హైదరాబాద్, మే 31, ( వెలుతురు)**




స్టాక్ మార్కెట్లో డబ్బుల పంట పండుతోంది.. లక్ష పెడితే.. కొద్ది రోజుల్లోనే లక్ష వస్తాయి.. లక్షకు లక్ష అని ఓ కంపెనీ ఆశచూపడంతో అమాయకులు నిండా మునిగిపోయారు. నిజమేనని నమ్ముకుని ఇళ్లు, ఒళ్లు గుల్ల చేసుకుని సంపాదించుకున్న సొమ్ము, మరికాస్త అప్పులు చేసి పెట్టుబడిగా పెట్టారు. ఇప్పుడు తమకు న్యాయం చేయాలని పోలీసుల వద్దకు పరుగులు పెడుతున్నారు. మేడ్చల్ జిల్లాజీడిమెట్ల పియస్ పరిదిలోని చింతల్ లో కొద్ది రోజుల కిందట ది పెంగ్విన్ పేరుతో ఓ కంపెనీ ఏర్పాటయింది. తాము స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చేస్తామని .. ప్రచారం చేసుకుంది. తమ వద్ద పెట్టుబడి పెడితే లక్ష రూపాయలకు లక్ష లాభం ఇస్తామని చెప్పి 1500మంది కస్టమర్ల వద్ద 150 కోట్లు వసూలుచేశారు. ఇప్పుడు లక్షకు లక్షకాదు కదా..అసలు కూడా ఇవ్వకుండా పరారయ్యారు. మోసపోయామని గ్రహించి జీడిమెట్ల పియస్ కి భాదితులు క్యూ కట్టారు. చింతల్, గణేష్‌నగర్‌లో 'ది పెంగ్విన్ సెక్యూరిటీస్' అనే పేరుతో కొందరు ఒక సంస్థను ఏర్పాటు చేశారు. కాస్త హైఫైగా ఏర్పాటు చేసిన సంస్థ గురించి అక్కడి స్థానికుల్లో గొప్పగా ప్రచారం చేయించుకున్నారు. స్టాక్ మార్కెట్లలో కోట్లు సంపాదించారని ప్రచారం చేసుకున్నారు. స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే తక్కువ కాలంలోనే మంచి రాబడి వస్తుందని అందర్నీ నమ్మించారు. తాము పెట్టిన పెట్టుబడికి కోట్లు సంపాదించామని ఇంకా ఎక్కువ పెట్టుబడి పెడితే ఇంకా ఎక్కువ వస్తుందని..అందుకే జనాల సొమ్ముతో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెప్పారు. మొదట్లో పెట్టుబడులు పెట్టిన వారికి ఆకర్షణీయమైన పథకాలతో తిరిగి డబ్బులు ఇచ్చారు. అలా డబ్బులు పొందిన వారు ప్రచారం చేయడమే కాదు.. మరికొంత సొమ్ము వవేసి అక్కడే జమ చేయడం ప్రారంభించారు. కొద్దిరోజులు పోయాక తమ వద్ద వారి సొమ్ము పేరుకుపోయిందని.. అంతా స్టాక్ లో పెడుతున్నామని భారీగా పెరుగుతోందని నమ్మిస్తూ వచ్చారు. అయితే కొద్ది రోజులుగా ఎవరికీ డబ్బులు తిరిగి ఇవ్వడం లేదు. అప్పటికే వీరి మాయమాటలు నమ్మిన సుమారు 1,500 మంది అమాయకులు తమ కష్టార్జితాన్ని ఈ సంస్థలో పెట్టుబడులుగా పెట్టారు. హఠాత్తుగా ఓ రోజు బోర్డు తిప్పేశారు.మదుపర్లకు నమ్మకం కలిగించేందుకు వారికి బాండ్ల రూపంలో కొన్ని పత్రాలను కూడా సంస్థ నిర్వాహకులు అందజేశారు. అవి ఎందుకు పనికి రావని తేలిపోయింది. బాధితుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అసలు వాళ్లెవరు ఇంత ఈజీగా ఎలా మోసం చేశారన్నదానిపై దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుతురు

రాష్ట్రీయం । జాతీయం

https://epaper.velthuru.com

ఆదివారం 1 జూన్ 2025


## నటుడు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు చేసిన ఫలితం

- శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడి సస్పెన్షన్



**తిరుపతి, మే 31( వెలుతురు):**
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి ఆలయ వేద పండితుడిపై సస్పెన్షన్ వేటు పడింది. సినీ నటుడు శ్రీకాంత్ కుటుంబానికి ప్రైవేటుగా నవగ్రహ శాంతి పూజలు నిర్వహించిన వ్యవహారంపై శ్రీకాళహస్తి ఆలయ అర్చకుడిపై ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలోని రాఘవేంద్ర స్వామి మఠంలో ఈనెల 29న గురువారం హీరో శ్రీకాంత్ కుటుంబం నవగ్రహ శాంతి పూజలు చేయించుకున్నారు. ముక్కంటి ఆలయంలో పనిచేసే కొందరు అర్చకులు, వేద పండితులు శ్రీకాంత్‌కు ప్రైవేటుగా పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే శ్రీకాళహస్తి ఆలయంలో పనిచేసే ఓ అర్చకుడు పూజలు నిర్వహించడంతో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఆలయ అర్చకులు బయట ఎక్కడా కూడా ఇలాంటి పూజలు చేయకూడదు అనే నిబంధనలు ఉన్నాయి. ఏ ఆలయంలో అయినా కూడా ఆ ఆలయానికే పనిచేయాలని.. అలా కాకుండా ప్రైవేటుగా ఇలాంటి పూజలు చేసినప్పుడు సదరు అర్చకులపై దేవాదాయ శాఖ చట్టం ప్రకారం క్రమశిక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో శ్రీకాంత్ ఫ్యామిలీకి శ్రీకాళహస్తి అర్చకుడు ప్రత్యేకంగా పూజలు చేసిన అంశంపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడం దేవస్థానం ఈవో బాపిరెడ్డి వెంటనే స్పందించారు. ప్రత్యేక పూజలు చేసిన అర్చకుడికి మెమో ఇచ్చారు. శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినే విధంగా ప్రవర్తించినందుకు ఆలయంలో విధులు నిర్వహించిన వేద పండితులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో ఉత్తర్వులు జారీ చేశారు. నిబంధనలు అతిక్రమించినందుకు అర్చకుడిని ఈవో బాపిరెడ్డి విధుల నుంచి తొలగించారు. అలాగే గతంలో కూడా చాలా మంది ఇలా ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న సంఘటనలు ఉన్నాయి. ఈ క్రమంలో ఇలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం వల్ల అలాంటి వ్యవహారంలో మిగిలిన వారు భయంతో ఉండే అవకాశం ఉంటుందని ఈవో బాపిరెడ్డి ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు– తెలుస్తోంది.

## వేములవాడ గోశాలను సందర్శించిన కలెక్టర్

- అనారోగ్యంతోనే 8 కోడెలు మృత్యువాత
- కలెక్టర్‌కు అధికారుల వివరణ
- తగు రక్షణచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం

**హైదరాబాద్ , మే 31( వెలుతురు):**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోవులకు అందిస్తున్న మేత, ఇతర పదార్థాల నాణ్యత , పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడాతు అకాల వర్షాలు, అనారోగ్య కారణాలతో 8 కోడెలు మృతి చెందాయని తెలిపారు. మిగతా ఏ కోడెలు మృతి చెందలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో అనవసరపు అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. పశు వైద్యాధికారులు అంజిరెడ్డి, రాహుల్, అభిలాష్, సాహితి, దీప్తి ఆద్వర్యంలో కోడెలకు నిరంతరం వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అయితే కోడెల సంరక్షణను మరింత బాధ్యతగా చూసుకోవాలని సూచించారు. నిత్యం వాటికి అందించే దాణా, మేత విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని ఆదేశించారు. నిత్యం పచ్చి గడ్డి పెట్టాలని, గోశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కోడెల పంపిణీకి తగు ఏర్పాట్లు– చేయాలని అధికారులకు సూచించారు. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు– తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు– చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు– తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రధమ వర్ధంతికి హాజరై ఘన నివాళి అర్పించిన స్నేహితులు..

- పలువురికి ఆదర్శం బాల్యం స్నేహం...

**హుజూరాబాద్ , మే 31( వెలుతురు):**



మిత్రుడి తల్లి మృతి చెందడంతో బాల్యమిత్రులు ప్రథమ వర్ధంతికి హాజరై ఘన ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు తెలంగాణ న్యూస్ సంపాదకులు డివిస్ ప్రసాద్ మాట్లాడారు. మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన జోగు వెంకన్న తల్లి మృతి చెందడంతో హిందూ సాంప్రదాయ ప్రకారం ప్రథమ వర్ధంతి నిర్వహించగా వెంకన్న బాల్యమిత్రులు 1987/1988 సంవత్సరం విద్యాభ్యాసం చేసిన బాల్య మిత్రులందరికీ ప్రథమ వర్ధంతికి హాజరై ఆ తల్లి చిత్రపటానికి పూలమలలు వేసి ఘన నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిడి కుమార్, బట్టు సుధాకర్, లలిత, రాజేశ్వరి, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు ,శ్రీనివాస్, సామల రవి, రమణ ,రాజ్ కుమార్, మిర్చి రాములు వెంకటేష్ ప్రభాకర్ కృష్ణ, చాంద్ పాషా, తూల వేణు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ట్రావెల్ జ్యో, బయ్యాకు సంబంధాలు..

## ఆరా తీస్తున్న అధికారులు

**హైదరాబాద్, మే 31( వెలుతురు):**
ప్రముఖ తెలుగు వ్లాగర్, బైక్ రైడర్, యూట్యూబర్ భయ్యా సన్నీ యాదవ్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) అధికారులు చెన్నైలో అరెస్టు చేశారు. సన్నీ యాదవ్ అరెస్టు.. ఒక్కసారిగా అతని స్వగ్రామం నూతనకల్‌లో కలకలం రేపింది. సన్నీ యాదవ్ అరెస్టుపై ఎన్ఐఏ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దీంతో బైక్ రైడర్ సన్నీ యాదవ్ ఆచూకీ పై తల్లిదండ్రుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన భయ్యా రవీందర్, అనూష దంపతుల కుమారుడు సన్నీ యాదవ్. చిన్నతనం నుంచే బైక్ లను నడపడం సరదా. ఈ సరదాతోనే వ్లాగింగ్ మీద ఆసక్తి పెంచుకున్నాడు. 2016 నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు బైక్ పై రైడింగ్ చేసి వీడియోలను పోస్ట్ చేసేవాడు. 2019లో 21 రోజుల్లోనే బైక్ పై లద్దాఖ్‌కు యాత్ర చేశాడు. ఆ యాత్రతో సబ్‌స్క్రైబర్ల సంఖ్య ఒక్క సారిగా మూడు లక్షలకు చేరుకుంది. దాంతో.. పూర్తిస్థాయి వ్లాగర్‌గా మారిపోయి 2019లో నేపాల్‌కు వెళ్లి.. తొలి విదేశీ యాత్రను పూర్తి చేశారు. ఇలా అనతికాలంలోనే బాగా ఫేమస్ అయ్యాడు.. అయితే.. ఈ ఏడాది మార్చిలో రాష్ట్ర వ్యాప్తంగా యూట్యూబర్లు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నారని కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కారణంగా బయ్యా సన్నీ యాదవ్‌పై మార్చి 5వ నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. అదే సమయంలో కొందరు యూట్యూబర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే సన్నీ యాదవ్ విదేశాల్లో ఉండడంతో పోలీసులు పోలీసులు లుకౌట్ సర్క్యులర్ కూడా జారీ చేశారు. దీంతో సన్నీ యాదవ్ దుబాయ్ నుంచి పాకిస్తాన్ కు వెళ్లాడు. ఆ తర్వాత బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసులో సన్నీ యాదవ్ తల్లిదండ్రులు హైకోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నారు.పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన సమయంలో బైక్ రైడర్, యూట్యూబర్ సన్నీ యాదవ్ పాక్ లోనే ఉన్నాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టిన నేపథ్యంలో భారత్ పాక్ ల మధ్య ఉద్రిక్తతలు నెలకున్నాయి. దేశంలోని కొందరు యూట్యూబర్లు స్పై గా పనిచేస్తూ భారత రహస్యాలన్నింటినీ పాక్ కు చేరవేస్తున్నారని ఎన్ఐఏ అధికారులు అనుమానించారు. దీంతో దేశంలోని కొందరు యూట్యూబర్లపై ఫోకస్ పెట్టారు. యూట్యూబర్







జ్యోతి మల్హోత్రా, మరో 11 మందినీ ఎన్ఐఏ అరెస్టు చేసింది. మరికొందరు యూట్యూబర్లపై నిఘా పెంచింది. పాకిస్తాన్ నుండి సన్నీ యాదవ్ రెండు వారాల క్రితం ఇండియా వచ్చాడు. పాక్ లో పర్యటించిన వీడియోలను తన యూట్యూబ్ ఖాతాలో పోస్టు చేశాడు. సన్నీ యాదవ్ తన పాకిస్థాన్ ట్రిప్‌పైనా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నాడు..ఇదేంది భయ్యా ఇది. ఇదెక్కడ చూడలే. ఓవైపు మనదేశం పాకిస్తాన్.. దాని తీవ్రవాదంతో పోరాడుతుంటే.. నువ్వేమో బైక్ వేసుకుని పాక్‌కు వెళ్లి నీ జీవితాశయం నెవేరిందని తెగ హైప్ ఇస్తున్నావు! ఓవైపు భారత స్త్రీలు తమ సింధూరాలు కోల్పోయి.. క్షోభను అనుభవిస్తుంటే.. నువ్వు పనీర్ రోటీలు తింటూ ఎంజాయ్ చేస్తున్నావు. పాక్ ఉగ్రవాదంతో మనం పోరాడుతుంటే.. వారి దేశంలో సైట్ సీయింగ్ ముఖ్యమైపోయిందా సన్నీ. ఇది ఒకరి ఆవేదన కాదు.. యూట్యూబ్‌లో బయ్యా సన్నీ యాదవ్ పాకిస్తాన్ టూర్ వీడియోల కింద వస్తున్న వందలాది కామెంట్లు. ఇటీవల అతడు తన మోటార్‌బైక్ మీద పాకిస్తాన్ వెళ్లడం పెద్ద ఇష్యూ అయిందిపాక్ వెళ్లి వచ్చిన బైక్ రైడర్ సన్నీ యాదవ్ పై నిఘా ఉంచిన ఎన్ఐఏ అధికారులు ఈనెల 29వ తేదీన చెన్నైలో అరెస్టు చేశారు. పాక్ సందర్శనకు గల కారణాలపై విచారణ జరిపేందుకు ఎన్ఐఏ అధికారులు అతడిని చేసినట్లు తెలిసింది. సన్నీ యాదవ్ అసలు పాకిస్థాన్‌కు ఎందుకు వెళ్లాడు? ఉద్రిక్తతల తరుణంలో శత్రుదేశాన్ని సందర్శించడానికి కారణమేంటి? పాక్ లో ఏయే ప్రాంతాల్లో సన్నీ యాదవ్ సందర్శించాడు..? ఎవరిని కలిశాడు..? ఎందుకు కలిశాడు అనే కోణంలో అతడిని విచారిస్తున్నట్లు సమాచారం.. ఇప్పటికే అరెస్టైన పాక్ గూఢచారి జ్యోతి మల్హోత్రా కేసులో సన్నీ పేరును కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం.. ఆమెతో సన్నీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా సంస్థలు సన్నీ మొబైల్, కమ్యూనికేషన్ చరిత్రను విశ్లేషిస్తున్నట్లు తెలుస్తోంది..యూట్యూబ్, బైక్ రైడర్ సన్నీ యాదవ్ అరెస్టుపై అతడి తల్లిదండ్రులు, స్నేహితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 29వ తేదీన చెన్నైలోని తన ఇంటి నుండి ఐదుగురు వ్యక్తులు మఫ్టీలో సన్నీ యాదవ్ ను తీసుకెళ్లారని అతని స్నేహితుడు చెర్రీ చెబుతున్నాడు. సన్నీ యాదవ్ ను దేశద్రోహిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని చెర్రీ చెబుతున్నాడు. ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేస్తే.. తమకు సమాచారం ఇవ్వాలని అతని తల్లిదండ్రులు కోరుతున్నారు. తమ కొడుకు దేశభక్తి కలిగినవాడని, ఉగ్రవాదులతో ఎలాంటి సంబంధాలు లేవని తండ్రి రవీందర్ వాపోతున్నాడు. కేవలం బైక్ రైడర్ గా మాత్రమే పాక్ ను సందర్శించాడని చెబుతున్నాడు. తన కుమారుడిని ఎన్ఐఏ అధికారులు అరెస్టు చేశారా..? లేక మరెవరైనా ఎత్తుకెళ్లారనే ఆందోళనను వ్యక్తం చేశారు. తన కొడుకు ఆచూకీ చెప్పకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని రవీందర్ చెబుతున్నాడు. హైకోర్టులో హెబియస్ కార్పస్ రిట్ వేస్తామని చెప్పారు.

# కవిత వెనుక మాస్టర్ మైండ్ ఎవరు...



**హైదరాబాద్, మే 31( వెలుతురు):**
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెనక ఎవరున్నారు? ఆమె సొంత నిర్ణయాలే వెనక ఉండి ఎవరైనా నడిపిస్తున్నారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కవిత సోదరుడిపైనే తిరుగుబాటు చేసేంత పరిస్థితి ఎందుకొచ్చిందన్న దానిపై బీఆర్ఎస్ నేతలు ఆరా తీస్తున్నారు. కవిత వెనక ఏ పార్టీ నేతలు అయినా ఉన్నారా? లేక తమ పార్టీలో ఉన్న నేతలే బ్యాక్ ఉండి ప్రోత్సహిస్తున్నారన్న సందేహం అందరిలోనూ కలుగుతుంది. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ లీడర్ అన్నది అందరికీ దాదాపు రెండేళ్ల క్రితమే క్లారిటీ వచ్చింది. అయితే ఇప్పుడు కవిత బరస్ట్ అవ్వడానికి కారణాలు ఏంటన్న దానిపైనే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేయడానికి వచ్చినప్పుడు కూడా కేటీఆర్ కవిత ఇంటికి వెళ్లారు. అక్కడే ఉండి ఈడీ అధికారులతో వాగ్వాదానికి కూడా దిగారు. ఇక కవిత తీహార్ జైలులో ఉన్న సమయంలో అనేక సార్లు ఢిల్లీ వెళ్లి కలసి వచ్చారు. న్యాయవాదులతోనూ బెయిల్ కోసం కేటీఆర్ హస్తినకు బయలుదేరి వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చినప్పుడు కూడా కేటీఆర్ అక్కడే ఉండి ఇంటికి తీసుకు వచ్చారు. ఇంత బాగా ఉన్న అన్నా చెల్లెళ్ల అనుబంధానికి గండి ఎక్కడ పడిందన్న దానిపైనే అందరికీ సందేహాలు తలెత్తుతున్నాయి. తీహార్ జైలులో ఉన్నప్పుడే బీజేపీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన వచ్చిందని, దానిని వ్యతిరేకించానని కవిత చెప్పే విషయం కూడా నమ్మశక్యంగా లేదంటున్నారు. కేసీఆర్ ఉద్యమ పార్టీగా పెట్టి తర్వాత దానిని జాతీయ పార్టీగా మార్చింది విలీనం చేయడానికి కాదు గదా? అన్న ప్రశ్న తలెత్తుతుంది. బీజేపీలో విలీనం చేస్తే కేసీఆర్ కు వచ్చే ప్రయోజనం ఏంటో అర్థం కూడా కావడం లేదు. బీజేపీలో ఒక నాయకుడిగానే మారతారు. మహా అయితే కేంద్రంలో మంత్రిపదవి దక్కుతుంది. రాష్ట్రం వారి చేతుల్లోకి పెట్టడానికి ఏ ప్రాంతీయ పార్టీ నేత అయినా ఎందుకు మొగ్గ చూపుతారన్న అనుమానం అందరిలోనూ కలుగుతుంది. అందులోనూ బీఆర్ఎస్ కు క్షేత్రస్థాయిలో బలమైన క్యాడర్ ఉంది. ఓటు బ్యాంకు ఉంది. అంతకు మించి కేసీఆర్ అనే శక్తి ఉంది. వీటన్నింటినీ కాదని కమలం పార్టీలో కలిపేయడానికి కేసీఆర్ ఏం రాజకీయ అనుభవం లేని నేత కాదు గదా? అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దొరకడం లేదు. కవిత తాను బయటకు వెళ్లడానికి ఈ సాకు చెబుతున్నారన్న అభిప్రాయం కూడా కార్యకర్తల్లో ఏర్పడింది. గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఇది కేవలం రాజకీయ పదవుల కోసం కాదని, ఆస్తి విషయాలుకూడా అయి ఉండవచ్చన్న సందేహాలు అందరిలోనూ కలుగుతున్నాయి. అయితే ఆ విషయం బయటకు చెప్పకుండా ఇలా బీజేపీలో విలీనం చేస్తారని బురద జల్లి బయటకు వెళ్లిపోవడానికి కవిత ఏమైనా ప్లాన్ వేశారా? అన్న అనుమానం అయితే అందరిలోనూ కలుగుతుంది. కేసీఆర్ నేరుగా రంగంలోకి దిగి కవితతో మాట్లాడితే ఇవన్నీ సమసిపోతాయని అంటున్నప్పటికీ కవిత చేసిన వ్యాఖ్యలు మాత్రం అన్నా చెల్లెళ్ల మధ్య గ్యాప్ మాత్రం కంటిన్యూ అవుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

## అన్నలపై గురిపెట్టిన చెల్లెళ్లు...

**హైదరాబాద్, మే 31( వెలుతురు):**
అన్నలపై తిరుగుబాటు చేసిన చెల్లెళ్లు షర్మిల, కవిత ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారారు. ఆంధ్రాలో షర్మిల రెడ్డి, తెలంగాణలో కవిత తమకు ప్రాధాన్యం దక్కడం లేదంటూ తమ దారి తాము చూసుకుంటున్నారు. ఏపీలో షర్మిల ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా అప్పట్లో అన్నపై ప్రస్తుతం కూటమి పై తన పోరాటం చేస్తున్నారు. మెయిన్ ఫోకస్ అన్న జగన్ పైన అనేది బహిరంగ రహస్యం. ఇప్పుడు తెలంగాణలో కవిత కూడా అదే పనిలో ఉన్నారు. రేపో మాపో సొంత పార్టీ ప్రకటన రావచ్చనేది రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతున్న చర్చ. కానీ తనకు అధినేత కేసీఆరేనని, కొత్త పార్టీ పెట్టే ఉద్దేశం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య పోలికలు, వ్యత్యాసాల పై రకరకాల చర్చలు నడుస్తున్నాయి.షర్మిల కవిత ఇద్దరి పోరాటం ప్రధానంగా తమ తమ అన్నలపైనే. అధికారంలోకి వచ్చాక జగన్ మోహన్ రెడ్డి తనను పక్కన పెట్టారని షర్మిల పదేపదే ఆరోపిస్తారు. కవిత ఆరోపణ కూడా అదే కాకపోతే ఆమె డైరెక్ట్ గా పేరు ఎత్తలేదు ఇంకా. షర్మిల, కవిత ఇద్దరు ముఖ్యమంత్రుల కుమార్తెలు. తండ్రి చనిపోయాక షర్మిల, తెలంగాణ ఉద్యమ సమయంలో కవిత ప్రజాక్షేత్రంలో బాగా నలిగినవారే. ఎండలను లెక్కచేయకుండా అన్న కోసం పాదయాత్ర చేసిన గతం షర్మిలది అయితే తెలంగాణ కోసం



సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతూ ప్రజలను జాగృతం చేసేన చరిత్ర కవిత కు ఉంది. ఒకానొక దశలో అన్నమాటే తమ మాటగా ఇద్దరూ పేరు తెచ్చుకున్నారు. రాజకీయంగా ఇద్దరి భర్తలూ సైలెంట్ గా ఉండేవారే. ఢిల్లీ స్థాయిలో ఇద్దరికీ తమదైన ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది. షర్మిల కవిత ఇద్దరి మధ్యా ఒక ముఖ్యమైన తేడా ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత షర్మిలకు ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదు. కనీసం ఒక ఎమ్మెల్సీ లాంటి పదవి కూడా ఆమెకు ఇవ్వలేదు జగన్ మోహన్ రెడ్డి. కానీ కవిత కు అలాకాదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆమెకు రాజకీయంగా సముచిత స్థానాన్ని ఇచ్చారు. ఎంపీగా పనిచేశారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఓడిపోతే ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారు. దీనిపై అప్పట్లో విమర్శలు వచ్చినా ఆయన లెక్క చేయలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆమె పాత్ర చాలానే ఉన్నా 2018 ఎన్నికల గెలుపు లో ఆమె పాత్ర తక్కువే. కానీ షర్మిల అలా కాదు. తన అన్నయ్య జైల్లో ఉన్నప్పుడు ఏకంగా 16 నెలలపాటు పార్టీకి దిక్సూచిగా మారారు. పాదయాత్ర చేశారు.2019లో తన అన్న జగన్ మోహన్ రెడ్డి గెలుపులో ఆమె పాత్ర కూడా ఎంతో కొంత లేకపోలేదు. అయినప్పటికీ షర్మిలకు ఎలాంటి పదవి దక్కకపోవడంతో రాజకీయంగా ఆమెకు అన్యాయం జరిగిందన్న భావన సామాన్య ప్రజల్లో ఉంది. కవిత లిక్కర్ స్కామ్ ఆరోపణలతో జైలుకు వెళ్లి రావడం కెసిఆర్ కు చాలా తలనొప్పులు తెచ్చిపెట్టింది. షర్మిలపై ప్రస్తుతానికి వేరే రకమైన ఆరోపణ లు ఏవీ లేవు. శర్మలకు తన తల్లి విజయమ్మ పూర్తిస్థాయి మద్దతు ఉంది. కుమారుడితో విభేదించి మరీ ఆమె కుమార్తె షర్మిల వద్దనే ఉంటోంది. కవిత విషయంలో ప్రస్తుతానికి ఆమె మాతృమూర్తి స్టాండ్ ఏమిటన్నది తెలియదు. సీట్లు ఏవి రాకపోయినా ప్రస్తుతానికి షర్మిల రాజకీయంగా ఒక జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా నెట్టుకొస్తున్నారు. కవిత రాజకీయ భవిష్యత్తు ఎలా ఉండబోతుందో తెలియాలంటే ఇంకొంచెం టైం పడుతుంది.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com